

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 207 మంగళవారం 28 జూలై 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

## ప్రభుత్వ బడి నుంచి మిషన్ ‘శక్తిశాట్’కు ఎంపిక



విద్యార్థిని జెస్సీకి మంత్రి లోకేశ్ అభినందనలు

గ్లోబల్ లూనార్ మిషన్ ‘శక్తిశాట్’కు ఎంపికైన విద్యార్థిని జెస్సీ

మంత్రి నారా లోకేశ్‌ను కలిసి అభినందనలు అందుకున్న వైనం

జెస్సీ భవిష్యత్ ప్రయత్నాలకు పూర్తి మద్దతు ఇస్తామని భరోసా

ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఈ ఘనత సాధించిన తూర్పుగోదావరి విద్యార్థిని

రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచావంటూ జెస్సీని కొనియాడిన మంత్రి

**అమరావతి**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అసాధారణ ప్రతిభతో ప్రపంచ వేదికపైకి అడుగుపెట్టిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థినికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ప్రపంచంలోనే తొలి ఆల్-గర్ల్స్ గ్లోబల్ లూనార్ క్యూబ్‌శాట్ ‘మిషన్ శక్తిశాట్’కు ఎంపికైన తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం విద్యార్థిని కందుల జెస్సీ, సోమవారం ఉండవల్లిలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిసింది. ఈ సందర్భంగా జెస్సీని ప్రత్యేకంగా అభినందించిన మంత్రి, ఆమె భవిష్యత్ ప్రయత్నాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా మద్దతుగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ధవళేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో - మిగతా3లో



## యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై మంగళవారమే చర్చ

- అధికార, విపక్షాల మధ్య కుదిరిన సయోధ్య!
- జూలై 28న యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చ
- పేపర్ లీకేజీలు, పరీక్షల అక్రమాలపై ఉక్కుపాదం మోపేలా చట్టంలో కీలక సవరణలు
- విపక్షాలు నిరసన కొనసాగించడం వల్ల చర్చ సాధ్యపడలేదు

# పనితీరు మారాలి

ఉద్యోగులకు సీఎం చంద్రబాబు సూచన

ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించాలి

ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి**

ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చర్చించారు. ఈ ఏడాది అంతటా ఎల్ నినో ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని అంచనాలు వస్తున్న నేపథ్యంలో ఇప్పటికే తీసుకున్న చర్యలతో పాటు... రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఉత్పన్నమయ్యే పరిణామాలను రైతులకు వివరించడంతోపాటు.. ప్రత్యామ్నాయ పంటలు - మిగతా3లో



## భారత కరెన్సీపై పదేళ్ల ఆంక్షలకు తెర

- రూ. 500 నోట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపాల్
- భారత కరెన్సీపై ఆంక్షలు సడలించిన నేపాల్
- రూ. 200, రూ. 500 నోట్ల వినియోగానికి అనుమతి

# ప్రజల వద్దకే ప్రజాప్రతినిధులు



- పండగలా ‘ఇంటింటికీ తెలుగుదేశం’ కార్యక్రమం
- రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ‘ఇంటింటికీ తెలుగుదేశం’ కార్యక్రమం
- ప్రచారంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు
- అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి కరపత్రాల పంపిణీ
- కూటమి విజయాలు తెలియచేస్తున్న నేతలు

**అమరావతి**

కేబినెట్ మినిస్టర్ నుంచి క్యాడర్ వరకు. ఎమ్మెల్యే నుంచి సాధారణ కార్యకర్త వరకు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా నాయకులు ప్రజల్లోకి వస్తున్నారు. చంద్రబాబు విజనరీతో చేస్తున్న అభివృద్ధి, పేదల బతుకులు మార్చేందుకు అందిస్తున్న సంక్షేమాన్ని పూస గుచ్చినట్లు వివరిస్తూ కరపత్రాలు అందజేస్తున్నారు. రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలు చెబుతూనే, ఇంకా తీర్చాల్సిన సమస్యల గురించి ఆరా తీస్తున్నారు. కూటమి - మిగతా3లో




## అంగన్‌వాడీల బలోపేతానికి మరో అడుగు

ఇక సీనియర్ సిటిజన్లు, విశ్రాంత మహిళా ఉద్యోగుల సేవలు

అంగన్‌వాడీల్లో వినూత్న కార్యక్రమం

ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో మానసిక వికాసం, నైతిక విలువలు, సామాజిక అవగాహన పెంపొందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

ఆకివీడు రామాలయానికి

## సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్



- ఆకివీడు రామాలయానికి సుప్రీంకోర్టు అనుమతి
- నిర్మాణ వ్యతిరేక పిటిషన్ కొట్టివేత
- కలెక్టర్ ఎన్‌వోసీ చట్టబద్ధమేనని స్పష్టీకరణ
- ప్రభుత్వ భూమిలో నిర్మాణానికి అభ్యంతరం లేదన్న కోర్టు



## అలా జరగకపోతే దేశవ్యాప్తంగా మళ్లీ ఆందోళనలు చేపడతాం

- కేంద్రానికి కాక్రోచ్ జనతా పార్టీ వార్నింగ్!
- విద్యార్థులపై పోలీసుల చర్యలు ఒప్పందానికి విరుద్ధమని కేంద్రంపై సీజేపీ ఆరోపణ
- ఎఫ్ఐఆర్‌లు ఉపసంహరించుకొని అరెస్ట్ అయిన వారిని విడుదల చేయాలని డిమాండ్
- అలా జరగకుంటే మళ్లీ దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని వార్నింగ్



## యుద్ధ విరామంతో దిగొచ్చిన చమురు ధరలు

- అమెరికా-ఇరాన్ ఉద్రిక్తత తగ్గడంతో చమురు ధరల పతనం
- బ్రెంట్, డబ్ల్యూటీఐ ధరలు ఏడు శాతం వరకు తగ్గుదల
- దౌత్యపరమైన పరిష్కారంపై మార్కెట్‌లో ఆశలు
- ఇంకా పూర్తిగా తొలగని సరఫరా అంతరాయ భయాలు
- చమురు పతనంతో రూపాయికి భారీ ఊరట

ఒక్కరోజే 7 శాతం పతనం

# వైసీపీ నేతలకు సన్ స్ట్రోక్స్...

**విజయవాడ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వింత పరిస్థితి కనిపిస్తోంది. ఆ పార్టీలో దూకుడు కలిగిన నేతలు చుట్టూ ఇప్పుడు కేసులు అలుముకుంటున్నాయి. అయితే అవి కూటమి ప్రభుత్వం పెట్టిన కేసులు కాదు. వారి వ్యక్తిగత, కుటుంబ వ్యవహారాలతో నమోదవుతున్నవే అధికం. తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ ఫ్యామిలీ పై ఏకంగా సొంత కోడలు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ ఫ్యామిలీకి చిక్కులు తప్పేలా లేవు. మాజీ మంత్రి అప్పలరాజు కొడుకు మూలంగా ఇబ్బందులు తెచ్చుకున్నారు. కొడుకు తో పాటు అరెస్టయ్యారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సైతం అరెస్టయ్యే అవకాశం ఉంది. అది కూడా కుమారుడు మూలంగానే. ఎందుకంటే కుమారుడి పేరుతో.. ఆస్తి యజమాని బతికి ఉండగానే తప్పుడు ధృవీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించారు కాబట్టి.కేవలం కుమారుల మూలంగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పుడు పోలీస్ కేసులకు చిక్కారు. అరెస్టులు సైతం నడుస్తున్నాయి. రోడ్డు ప్రమాదాలు అనేవి సహజం. అలానే రోడ్డు ప్రమాదానికి కారణం అయ్యారు మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడు. అయితే కుమారుడ్ని కేసు నుంచి తప్పించేందుకు మరొకరిని బలిపశువు చేశారు అప్పలరాజు. అలా కుమారుడ్ని బయటపడేసే క్రమంలో ఇద్దరు దొరికిపోయారు. ప్రస్తుతం ఇద్దరూ ఒకే జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. అయితే పెద్దమనిషి పాత్ర పోషించి సమస్య పరిష్కరించుకుంటే బాగుండేది. కానీ దానిని రాజకీయ కుట్రగా ఆయన అభివర్ణిస్తున్నారు.మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సైతం అలానే తన కుమారుడు మూలంగా కేసుకు గురయ్యారు. తన కుమారుడికి అడ్డగోలుగా నాలుగు కోట్ల రూపాయల విలువైన భూమిని రిజిస్ట్రేషన్ చేయించేందుకు.. ఏకంగా బతికున్న యజమానిని చనిపోయినట్టు చూపించి.. వారి వారసుల పేరుతో తప్పుడు ధృవీకరణ పత్రాలు రూపొందించి.. కుమారుడి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించారు. ఒక రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నప్పుడు, ఒక పెద్ద మనిషిగా చలామణిలో ఉన్నప్పుడు ఇటువంటి అడ్డగోలు వ్యవహారానికి తెర తీశారు. ఇప్పుడు అడ్డంగా బుక్కయ్యారు. ఏకంగా ఫ్యామిలీతో పాటు పరారీ అయ్యారు.ఇప్పుడు తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ కూడా ఇటువంటి పరిస్థితినే ఎదుర్కొన్నారు. ఈయన కూడా కుమారుడి వల్ల కేసుల్లో చిక్కుకున్నారు. ఆయన ఒక్కరే కాదు ఫ్యామిలీ మొత్తం 11 మందిపై ఇప్పుడు సొంత కోడలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. వరకట్నం తో పాటు గృహహింస పాల్పడుతున్నారంటూ సొంత కోడలు ఫిర్యాదు చేయడం మాత్రం సంచలనంగా మారింది. ఏడాది కిందట కుమారుడికి వివాహం జరిగింది. ఇంతలోనే ఈ వివాదం తలెత్తింది. పరిష్కరించాల్సిన పెద్దమనిషి పాత్రలో ఉండగా నిర్లక్ష్యం చేయడంతోనే ఈ పరిస్థితికి వచ్చింది. ఇది కూడా రాజకీయ కుట్రగా అభివర్ణిస్తున్నారు జోగి రమేష్. ఇలా వైసిపి నేతలకు కుమారుల వల్ల తలవొంపులు వస్తుండడం మాత్రం నిజంగా



# ఇంద్రకీలాద్రిపై శాకంబరీ మహోత్సవాల కోలాహలం

**19వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన శాకంబరీ ఉత్సవాలు**

**దేదీప్యమానంగా రూపుదిద్దుకుంటున్న దుర్గమ్మ సన్నిధి.**

**విజయవాడ** ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహించే "శాకంబరీ ఉత్సవాలు" సోమవారం ప్రారంభం అయ్యాయి. మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు దేవస్థాన యంత్రాంగం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ ఉత్సవాల వివరాలను వెల్లడించారు.

ప్రకృతి స్వరూపిణి అయిన శ్రీ అమ్మవారికి ప్రకృతిలో లభించే వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు మరియు పండ్లతో అలంకరించడమే శాకంబరీ ఉత్సవం. భూలోకంలో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు మరియు రైతాంగం సుఖసంతోషాలతో జీవించాలని కాంక్షిస్తూ ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలు 2007వ సంవత్సరంలో అప్పటి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.ఎస్. చంద్రశేఖర్ ఆజాద్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. అప్పట్లో దేవస్థాన అర్చక బృందం వరంగల్ భద్రకాళీ ఆలయంలో జరిగే క్రతువులు, శాస్త్ర ప్రమాణాలను పరిశీలించిన అనంతరం ఇంద్రకీలాద్రిపై ఈ సంప్రదాయాన్ని ప్రారంభించిచారు.

నాటి నుండి నేటి వరకు గత 19 సంవత్సరాలుగా దుర్గమ్మ సన్నిధిలో ఈ శాకంబరీదేవి పూజలు నిరంతరాయంగా, వైభవంగా సాగుతున్నాయి. ఈ ఏడాది ఎల్ నినో (ఇశ్రీ ఔత్రినీ) ప్రభావం వల్ల వర్షాలు లేక మార్కెట్లో కూరగాయల లభ్యత తక్కువగా ఉన్నప్పటికీ, దేవస్థాన సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వివిధ ప్రాంతాలకు వెళ్లి రైతులు, వ్యాపారుల నుండి విరాళాలు సేకరించారు. ఆదివారం సాయంత్రం నాటికే సుమారు 32 టన్నుల కూరగాయలు, ఆకుకూరలు ఇంద్రకీలాద్రికి చేరుకున్నాయి. దీనికి తోడు విజయవాడ కేదారేశ్వర పేట హోల్సేల్ పండ్ల మార్కెట్ నుండి ఈరోజు రాత్రికి మరో 4 టన్నుల పండ్లు విరాళంగా రానున్నాయి. రైతులు ఎంతో శ్రమతో అందించిన కూరగాయలు, పండ్లు ఆలయం వెలుపల అలంకరణల వల్ల వృథా కాకుండా దేవస్థానం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇప్పటికే శాస్త్రోక్తంగా కాయగూరల దండలను సిద్ధం చేశామని, ప్రాంగణమంతా అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామని ఈవో వివరించారు.

ఈ మహోత్సవాలు జరిగే ఈ మూడు రోజులలోనూ అమ్మవారి దర్శన సమయాలు సాధారణ రోజుల్లో మాదిరిగానే యథావిధిగా కొనసాగుతాయని, దర్శన సమయాలలో ఎటువంటి మార్పులు ఉండవని ఈవో శీనా నాయక్ స్పష్టం చేశారు.

దేవస్థానం ధర్మకర్తలమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ), సభ్యులు, దేవస్థానం సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతున్నామని,ఈ పవిత్ర ఉత్సవాలలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు



# షర్మిళకు సీరియస్.. లైట్ తీసుకున్న జగన్

**హైదరాబాద్ :** షర్మిలకు ఉదర సంబంధిత సర్జరీ జరిగినా కూడా జగన్మోహన్ రెడ్డి కనీసం స్పందించకపోవడంపై చర్చనీయాంశమైంది. రాజకీయంగా ఎన్నో విబేధాలు, వాదనలు ఉండటం సహజమే అయినప్పటికీ, కుటుంబ బంధాలు, తోడబుట్టిన రక్త సంబంధాల విషయంలో అనుసరించే తీరు ఒక వ్యక్తి నైతికతను తేటతెల్లం చేస్తుంది. కేడర్‌కు, ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా తాను ముందుంటానని, వారి వెంటే నడుస్తానని పదే పదే చెప్పుకునే జగన్.. సొంత చెల్లెలు షర్మిలకు ఆపరేషన్ జరిగితే కనీసం పలకరించకపోవడం, ఒక చిన్న సానుభూతి ట్వీట్ కూడా చేయకపోవడం అమానుషమనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయంగా ప్రత్యర్థులుగా ఉన్నవారే మానవతా దృక్పథంతో స్పందించడం గమనార్హం. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేష్ లాంటి రాజకీయ ప్రత్యర్థులే స్వయంగా స్పందించి షర్మిల ఆరోగ్యం కుదుటపడాలని, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి సోషల్ మీడియా వేదికగా ట్వీట్లు చేశారు. కానీ, రక్త సంబంధం ఉన్న సొంత అన్న అయిన జగన్ మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నంగా వ్యవహరించి మౌనం వహించారు. రాజకీయ ప్రత్యర్థులకు ఉన్న కనీస స్పందన కూడా తోడబుట్టిన చెల్లెలు విషయంలో సొంత అన్నకు లేకపోవడం ఆయన నైతికతను పూర్తిగా ప్రశ్నార్థకం చేస్తోంది.ఒక రాజకీయ నాయకుడిగా ఎంతటి కక్షలు, విభేదాలు ఉన్నప్పటికీ, కుటుంబ సభ్యుల అనారోగ్య సమయాల్లో మానవత్వాన్ని ప్రదర్శించడం భారతీయ సంస్కృతిలో భాగం. కానీ ఇక్కడ రాజకీయ కక్షలు, విభేదాలు ఏకంగా రక్త సంబంధాల కంటే కూడా ఎక్కువైపోయాయా అనే అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నాయి. అధికారం పోయిన తర్వాత కూడా పాత కక్షలను మనసులో పెట్టుకుని, సొంత చెల్లెలు పట్ల ఇంతటి కఠిన వైఖరి ప్రదర్శించడం ఏమాత్రం సమంజసం కాదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.తోడబుట్టిన చెల్లెలు ఆసుపత్రిలో ఉండి అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడు ఒక అన్నగా ఉండాల్సిన కనీస నైతిక బాధ్యతను, మానవత్వాన్ని కూడా జగన్ విస్మరించడం ఆయన వ్యక్తిగత రాజకీయ శైలిపై తీవ్రమైన మచ్చగా మారుతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం, కక్షసాధింపుల కోసం బంధాలను కూడా పూర్తిగా తెంచుకునే స్థాయికి దిగజారారనే అపవాదును ఈ ఘటన ద్వారా జగన్ మూటగట్టుకుంటున్నారని, ఇది భవిష్యత్తులో ఆయన రాజకీయ జీవితానికి మరింత నష్టం చేకూరుస్తుందని విమర్శకులు మండిపడుతున్నారు.





## పనితీరు మారాలి

-మొదటిపేజీ తరువాయి

వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. దీని నిమిత్తం క్యాంపెయిన్ మోడ్‌లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే ఏ ప్రాంతాల్లో ఏయే పంట సాగు చేయాలనేదానిపై రైతులకు వివరించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పంటల బీమా యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల విషయంలో కొంత గ్యాప్ ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఆలూరు నియోజకవర్గ పర్యటనలో ఉద్యోగుల పనితీరును చదివి వినిపించినప్పుడు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వచ్చిన ప్రతిస్పందనను అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. రంపచోడవరంలో విద్యార్థి శివాని ఆత్మహత్య చేసుకున్న ఘటనను సీఎం చంద్రబాబు అధికారుల వద్ద ప్రస్తావించారు. చదువులో టాపర్ అయిన శివాని చనిపోవడం చాలా ఆవేదన కలిగించిందని అన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పరిశీలించేందుకు సైకో మెట్రిక్ టెస్టులను చేయించాలని విద్యా శాఖ ఆదేశించిందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు సీఎంకు వివరించారు. మానసిన పరిస్థితిని అంచనా వేసేందుకు నిపుణుల సేవలు తీసుకోవడంతోపాటు... టీచర్లకు కూడా అవసరమైన మేరకు శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడి నుంచి మిషన్ 'శక్తిశాట్'కు ఎంపిక...

-మొదటిపేజీ తరువాయి

తరగతి చదువుతున్న కందుల జెస్సీ, 'మిషన్ శక్తిశాట్'కు భారత్ నుంచి ఎంపికైన 20 మంది బాలికల్లో ఒకరిగా నిలిచింది. ఈ ఘనత సాధించిన ఏకైక ఆంధ్రప్రదేశ్ విద్యార్థినిగా ఆమె రికార్డు సృష్టించింది. తన పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌లో చేసిన ప్రయోగాలే తనకు అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తిని పెంచాయని జెస్సీ మంత్రికి వివరించింది. ఏడో తరగతి నుంచే స్పేస్ సైన్స్ పట్ల ఆకర్షితురాలినయ్యానని, మిషన్ శక్తిశాట్‌లో భాగంగా 21 మాడ్యూల్స్‌లో 550 సెషన్ల శిక్షణ తీసుకున్నానని తెలిపింది. భవిష్యత్తులో ఏరోనాటికల్ ఇంజనీర్‌గా స్థిరపడటమే తన లక్ష్యమని ఆమె పేర్కొంది. జెస్సీ సాధించిన విజయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అంతర్జాతీయ స్థాయికి ఎదగడం రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న 22 క్లస్టర్లలో 'స్పేస్ సిటీ క్లస్టర్' కూడా ఉందని, అంతరిక్ష రంగంలో యువతకు అపార అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు. అనంతరం మంత్రి, మిషన్ శక్తిశాట్ పోస్టర్‌ను ఆవిష్కరించి, జెస్సీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ శక్తిశాట్ డైరెక్టర్, స్పేస్ కిడ్స్ ఇండియా సీఈవో డాక్టర్ శ్రీమతి కేశన్, సంస్కార ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ జ్యోత్స్న తిరునగరి, పాఠశాల ఉపాధ్యాయురాలు కె.మణిమాల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రజాప్రతినిధులు

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వస్తున్నారు. హోంమంత్రి అనిత అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పాల్‌మాన్ మత్స్యకార గ్రామంలో పర్యటించారు. ఒక్కొక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలంలోని జీలిక వలస, సీతంపేట గ్రామాల్లో మంత్రి సంధ్యారాణి పర్యటించారు. మహిళలతో ఆప్యాయంగా మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరులోని ముస్తాపురంలో పర్యటించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గంలోని మరుపల్లిలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఇంటింటికీ వెళ్లి కూటమి పాలనను వివరించారు. చిరు వ్యాపారుల దగ్గరకు వెళ్లి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

**ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు**

గుంటూరు జిల్లా తెనాలిలో పర్యటించిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. కూటమి రెండేళ్ల పాలన గురించి వివరించారు. పల్నాడు జిల్లా అమరావతి మండలం లేమల్లె గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఇంటింటికీ వెళ్లి రెండేళ్ల ప్రగతి గురించి వివరించారు. ప్రకాశం జిల్లా దర్శిలో పర్యటించిన టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి ప్రజలను అడిగి సమస్యలపై ఆరా తీశారు. తాగునీటి, డ్రైనేజీ, పింఛన్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**పథకాలు అందుతున్నాయా? లేదా?**

అనంతపురం జిల్లా గుమ్మగట్ల మండలం తాళ్లకేర గ్రామంలో ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారు. ముందుగా పార్టీ పెట్టినప్పటి నుంచి సేవలందిస్తున్న నాయకులను సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమం వివరించారు. శ్రీసత్యసాయి జిల్లా గుడిబండలో పర్యటించిన ఎమ్మెల్యే మీా రాజు మౌలిక వసతుల సమస్యలపై ఆరా తీశారు. వెంటనే పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఆ తర్వాత ఖ+దీఎ హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. నంద్యాల జిల్లా డోన్‌లో ఎమ్మెల్యే కోట్ల జయప్రకాశ్ రెడ్డి ఇంటింటికీ ప్రచారం కార్యక్రమం చేపట్టారు. ప్రజలతో మాట్లాడి పథకాలు అందుతున్నాయా? లేదా? అని ఆరా తీశారు.

**సిమెంట్ రోడ్లు ప్రారంభం**

పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి మండలం ఖ. సముద్రపుగట్టు గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన కరపత్రాలు ఇంటింటికీ పంపిణీ చేశారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి, కుమారుడు చింతకాయల రాజేశ్ ఇంటింటికీ ప్రచారం కార్యక్రమం చేపట్టారు. 22 వార్డులో 50 లక్షల రూపాయలతో చేపట్టిన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు.

## అంగన్‌వాడీల బలోపేతానికి మరో అడుగు

అంగన్‌వాడీ కేంద్రాలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అనుభవజ్ఞులైన మహిళా సీనియర్ సిటిజన్లు, విశ్రాంత మహిళా ఉద్యోగులు, గృహిణుల సేవలను వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. స్వచ్ఛందంగా ముందుకొచ్చే మహిళలకు అవకాశం కల్పిస్తూ, అంగన్‌వాడీ కార్యకర్తలకు సహాయకులుగా వారిని వినియోగించనుంది. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో మానసిక వికాసం, నైతిక విలువలు, సామాజిక అవగాహన పెంపొందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసక్తి కలిగిన మహిళలు రోజుకు రెండు గంటల పాటు సమీప అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి ఆరేళ్లలోపు చిన్నారులతో సమయం గడపనున్నారు. వారికి నైతిక విలువలు, కుటుంబ బంధాల ప్రాముఖ్యత, జీవిత పాఠాలు, మంచి అలవాట్లు కథల రూపంలో చెప్పడంతో పాటు ఆటలు, పాటలు, సృజనాత్మక కార్యకలాపాల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యాబోధనకు సహకరిస్తారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆధార్‌శిల' సిలబస్‌కు అనుగుణంగా విద్యా కార్యక్రమాల్లో భాగస్వాములై పిల్లల్లో నేర్చుకునే ఆసక్తిని పెంపొందిస్తారు. ఈ విధానం ద్వారా చిన్నారుల్లో భాషా నైపుణ్యాలు, ఆలోచనా సామర్థ్యం, సామాజిక నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. బాపట్ల జిల్లాలోని ఏడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 1,552 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, వాటిలో సుమారు 28 వేల మందికి పైగా చిన్నారులు సేవలు పొందుతున్నారు. ఈ కేంద్రాల్లో కార్యకర్తలకు అదనపు సహకారం అందించడం ద్వారా పిల్లలపై మరింత శ్రద్ధ పెట్టే అవకాశం కలుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చేసిన మహిళల అనుభవం, గృహిణుల జీవిత అనుభవాలు పిల్లల వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

స్వచ్ఛంద సేవలకు ప్రాధాన్యం : ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య వారికి అనుకూలమైన సమయంలో అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి సేవలందించే వెసులుబాటు కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే మహిళా సీనియర్ సిటిజన్లు, విశ్రాంత మహిళా ఉద్యోగులు, గృహిణులు సంబంధిత ఐసీడీఎస్ సూపర్‌వైజర్లను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. అయితే, ఈ సేవలు పూర్తిగా స్వచ్ఛంద ప్రాతిపదికన ఉండనున్నాయని, ఇందులో పాల్గొనే వారికి ఎలాంటి పారితోషకం చెల్లించబోమని ఐసీడీఎస్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. స్వచ్ఛంద సేవలకు ప్రాధాన్యం : ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య వారికి అనుకూలమైన సమయంలో అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి సేవలందించే వెసులుబాటు కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే మహిళా సీనియర్ సిటిజన్లు, విశ్రాంత మహిళా ఉద్యోగులు, గృహిణులు సంబంధిత ఐసీడీఎస్ సూపర్‌వైజర్లను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. అయితే, ఈ సేవలు పూర్తిగా స్వచ్ఛంద ప్రాతిపదికన ఉండనున్నాయని, ఇందులో పాల్గొనే వారికి ఎలాంటి పారితోషకం చెల్లించబోమని ఐసీడీఎస్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. స్వచ్ఛంద సేవలకు ప్రాధాన్యం : ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య వారికి అనుకూలమైన సమయంలో అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి సేవలందించే వెసులుబాటు కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే మహిళా సీనియర్ సిటిజన్లు, విశ్రాంత మహిళా ఉద్యోగులు, గృహిణులు సంబంధిత ఐసీడీఎస్ సూపర్‌వైజర్లను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. అయితే, ఈ సేవలు పూర్తిగా

## వైఎస్ షర్మిల ఆరోగ్య క్షేమం కోసం కాణిపాకంలో ప్రత్యేక పూజలు

### - త్వరగా కోలుకుని ప్రజా సేవలోకి రావాలని ప్రార్థించిన కాంగ్రెస్ పులివెందుల ఇన్‌చార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి



వేంపల్లె (కదిలించే వార్త)జూలై 27:

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆరోగ్య క్షేమం కోసం కాంగ్రెస్ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి సోమవారం ప్రసిద్ధ కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్న ఆయన, వైఎస్ షర్మిలా రెడ్డి ఇటీవల జరిగిన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తై ప్రస్తుతం కోలుకుంటున్నారని తెలిపారు. ఆమె త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని మళ్లీ ప్రజా జీవితంలో చురుకుగా సేవలందించాలని స్వామివారిని ప్రార్థించినట్లు వెల్లడించారు.ప్రజల ఆశీస్సులు, దైవానుగ్రహంతో వైఎస్ షర్మిలా రెడ్డి పూర్తి ఆరోగ్యంతో తిరిగి ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షిస్తున్నట్లు మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య క్షేమం కోసం ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.

## విద్యాశాఖ మంత్రి లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి..

### - మండల కన్వీనర్,జడ్పీటీసీ



పులివెందుల రూరల్ కదిలించే వార్త జులై 27

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా స్ఫూర్తితో, ఏపీలో డీఎస్సీ పరీక్షల నిర్వహణలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం ఉదయం స్థానిక వేముల మండలం లోని స్థానిక వేముల వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయం నందు పత్రిక సమావేశం నిర్వహించారు. డీఎస్సీ పరీక్షా విధానంలో అవకతవకలు, పేపర్ లీకేజీలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి.కేంద్రంలో ఒకలా, రాష్ట్రంలో మరోలా కాకుండా నైతిక బాధ్యత వహించి లోకేష్ వైదొలగాలని డిమాండ్ చేశారు అలాగే ఈ సమగ్ర వ్యవహారంపై సీబీఐ లేదా స్వతంత్ర సంస్థతో విచారణ జరపాలని కోరుతున్నారు

## కూటమి ప్రభుత్వం పై విద్యార్థి - యువత నిరసన ర్యాలీ ని జయప్రదం చేయండి

### - పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త జూలై 27

కూటమి ప్రభుత్వం విద్యార్థి ,యువత పై అవలంబిస్తున్న విధానాల పై మరియు డిఎస్సీ అక్రమాలపై పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి, వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 28 వ తేదీ కడప లో తలపెట్టిన నిరసన ర్యాలీలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్ మనోహర్ రెడ్డి , పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డిలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆంధ్రప్రదేశ్లో విద్యార్థులు, యువత సమస్యలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జూలై 28వ తేదీన (మంగళవారం) భారీ నిరసన ర్యాలీలు నిర్వహించనున్నారని, డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు, నీట్ పరీక్ష పేపర్ లీకేజీ సమస్యలపై పోరాడుదామని పిలుపునిచ్చారు.

## ప్రమాదాలకు నిలయంగా మారిన మ్యాన్ హోల్స్

### - నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు



పులివెందుల కదిలించే వార్త జులై 27

పులివెందుల పట్టణంలోని పలు విధులలో మ్యాన్‌హోల్ మూతలు పగిలిపోవడం ముఖ్యంగా సంతోష్ హోటల్ వీధి లోని వివేకానంద స్కూల్ దగ్గర రిలయన్స్ ట్రెండ్స్ పక్క వీధులలో మరియు ఎస్బిఐ కాలనీ 17 వ వార్డు సచివాలయము దగ్గర రోడ్డు గుంతలయం మ్యాన్‌హోల్స్ మూతలు పగిలిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూత ధ్వంసం కావడంతో అటుగా వెళ్లే పాదాచారులు, వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది.ప్రత్యేకంగా రాత్రి వేళల్లో గోతిని గుర్తించలేక ప్రమాదాలు జరిగే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌పై కొత్త మూత ఏర్పాటు చేసి సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## కడప బీసీ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ అంశంపై వైసీపీ మొసలి కన్నీరు.

### - గత ప్రభుత్వం లో వైసీపీ మొద్దు నిద్ర...

### - బీజేవైఎమ్ రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్



కడప జులై 27 కదిలించే వార్త

కడప నగరంలోని బీసీ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ దుస్థితికి పూర్తిగా వైఎస్సార్సీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీజేవైఎమ్ రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్ ఆరోపించారు. సోమవారం సందర్భంగా కడప నగరంలోని వై జంక్షన్ నందు తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కనీస వసతులు లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా, గతశీ లో అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ నాయకులు పట్టించుకోలేదని విమర్శించారు.నిన్న మొన్న ఏర్పడిన కూటమి ప్రభుత్వంపై నిందలు మోపడం వైఎస్సార్సీపీ రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని అన్నారు. ఐదేళ్ల పాటు కడప ఎమ్మెల్యేగా, డిప్యూటీ సీఎంగా పనిచేసిన అంజాద్ బాషా బీసీ బాలికల హాస్టల్‌కు శాశ్వత భవనం ఎందుకు నిర్మించలేకపోయారని ప్రశ్నించారు.ప్రస్తుతం బీసీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సవితమ్మపై విమర్శలు చేసే నైతిక హక్కు వైఎస్సార్సీపీకి లేదని పేర్కొన్నారు. కడప నగరంలో వైఎస్సార్సీపీ పాలనలో అభివృద్ధి కంటే భూ కబ్జాలు, ఆస్తుల రాజకీయాలకే ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు. . గత ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుంటే చౌకబారు రాజకీయాలు మానుకోవాలని సూచించారు.

# ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమము.





పులివెందుల కదిలించే వార్త జూలై 27

కడపజిల్లా యస్.. షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలమేరకు పులివెందుల పట్టణములోని ఆటోడ్రైవర్లు మరియు యజమానులకు రోడ్డుభద్రతపై ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది.ఈసమావేశమునకు ముఖ్యఅతిధులుగా పులివెందుల డి.యస్.పి శ్రీ.బుక్కే మురళి మరియు పులివెందుల ఎమ్ వి ఐ ప్రసాద్ హాజరు అయ్యారు ఈసందర్భముగా పులివెందుల ట్రాఫిక్ ఇన్సెపెక్టర్ జి. ప్రసాదరావు మాట్లాడుతూ

1.డ్రంకెన్ డ్రైవింగ్ చేయకూడదు

2. ఓవర్ స్పీడ్గా వెళ్ళకూడదు 3.ఓవర్ లోడ్ తో ప్రయాణించరాదు.

4.సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదు. 5.హెల్మెట్ ధరించి ప్రయాణించాలి. 6.సీట్ బెల్ట్ ధరించడం

7.రాంగ్ పార్కింగ్ చేయరాదు. 8.మైనర్ డ్రైవింగ్ చేయరాదు.9. రాంగ్ రూట్ లో ప్రయాణించరాదు

10. ప్రయాణికుల నుండి అధిక చార్జీలు వసూలు చేయరాదని పలు సూచనలు చేశారు. అనంతరం

పులివెందుల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ

ప్రతి వాహన డ్రైవరు ఆర్.సి, లైసెన్స్, బీమా, ఫిట్‌నెస్ పొల్యూషన్ సర్టిఫికేట్స్ కలిగి ఉండవలెనని సూచించి, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు.

ముఖ్యఅతిథులు డి.యస్.పి.బుక్కేమురళి మాట్లాడుతూలి

రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతిఒక్కరి బాధ్యతని, ప్రతిఒక్కరు రోడ్డునియమాలను తప్పక పాటించాలని లేదా చట్టపరముగా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆటోలలో పరిమితికి మించి ప్రజలను ఎక్కించుకొని నడుపరాదని, ఆటోలను వారికి కేటాయించిన ఆటో స్టాండ్ లలో మాత్రమే ఉంచుకోవాలని, ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ లు చేయ రాదని సూచించారు.ముఖ్యముగా స్కూల్ విదార్థులతో ప్రయాణించు సమయములో అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు. మద్యంత్రాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని అది మీప్రాణాలకు మరియు ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తుందని సూచించారు. ప్రయాణికులు తొందరపాటున ఆటోలో వారివిలువైన ఆభరణములు, డబ్బులు మరచివెళ్ళినచో, వెంటనే ఆటోడ్రైవర్లు వాటిని సంభందిత పోలీస్ స్టేషన్ నందు అప్పగించి నిజాయితీ చాటుకోవాలని సూచించారు.మహిళపట్ల గౌరవముగా ఉండాలని లేనియెడల కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. పులివెందుల పట్టణము నిఘానేత్రాల పర్యవేక్షణలో ఉందని చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిని వెంటనే గుర్తించి కఠినంగా వ్యవ హరిస్తామని హెచ్చరించారు. జీరో ప్రమాదాలే పులివెందుల పోలీసుల లక్ష్యమని దీనిని సాకారం చేయుటకు ప్రతి వాహనచోదకులు మరియు ప్రజలు తప్పకుండా ట్రాఫిక్ నియమాలు పాటించి, పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై పోరుబాట

### - జులై 28న కడపలో విద్యార్థి,యువత నిరసన ర్యాలీ

### - జయప్రదం చేయాలని వైఎస్ మనోహర్ రెడ్డి పిలుపు



పులివెందుల అర్బన్ కదిలించే వార్త జులై 27:

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విద్యార్థులు,యువత పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను ఎండగట్టడంతో పాటు,డీఎస్సీలో జరుగుతున్న అక్రమాలను నిరసిస్తూ ఈ నెల 28న కడప నగరంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్ మనోహర్ రెడ్డి తెలిపారు.ఈ ర్యాలీకి సంబంధించిన కార్యక్రమ పోస్టర్‌ను ఆయన ముఖ్య నాయకులతో కలిసి పులివెందుల వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. కూటమి పాలనలో విద్యార్థులు,నిరుద్యోగ యువత తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని, వారి హక్కుల సాధన కోసం చేపడుతున్న ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,విద్యార్థి మరియు యువజన విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించిన మారెడ్డి జోగిరెడ్డి





పులివెందుల కదిలించే వార్త జూలై 27 పులివెందుల మున్సిపాలిటీలోని పిజియో థెరపీ సాయి కిషోర్ క్లినిక్ వద్ద నుంచి "ఇంటింటికీ తెలుగుదేశం (డోర్ టు డోర్)" కార్యక్రమాన్ని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ, వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ పులివెందుల పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, తూగుట్ల మధుసూదన్ రెడ్డి,టీడీపి మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దురు వెంకట్రామిరెడ్డి నల్లాగారి భాస్కర్ రెడ్డి,ఎర్ర జగదీష్ రెడ్డి పిజియో థేరపి సాయి కిషోర్ లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి ,పార్టీ నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అమరావతి ఛాంపియన్షిప్‌లో మెరిసిన వేంపల్లె జెడ్పీ బాలుర పాఠశాల విద్యార్థులు

### - జిల్లా స్థాయి పోటీలకు ఆరుగురు ఎంపిక -- పాఠశాలలో ఆనందోత్సాహం



వేంపల్లె (కదిలించే వార్త), జూలై 27:

అమరావతి ఛాంపియన్షిప్ క్రీడా పోటీల్లో వేంపల్లెలోని తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభతో మరోసారి సత్తా చాటారు. ఈ నెల 25న పులివెందుల నియోజకవర్గంలో నిర్వహించిన అండర్–17 బాలుర వాలీబాల్ సెలక్షన్ ట్రయల్స్‌లో పాల్గొన్న పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు.వాలీబాల్ విభాగంలో వి. గురుచరణ్, పి. విష్ణుచరణ్, బి. అజయ్, ఎస్. యాకూబ్, పి. నాయబ్ రసూల్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కాగా, లాంగ్ జంప్ విభాగంలో ఎల్. ఆనంద్ జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఒకే పాఠశాల నుంచి ఆరుగురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు క్రీడల్లో మెరుగైన శిక్షణ అందించి ఈ విజయానికి కారకులైన ఫిజికల్ డైరెక్టర్లు నిషాల్, ప్రమీల కుమారిలను ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా స్థాయి పోటీల్లో కూడా ఇదే జోరు కొనసాగించి విజయం సాధించి పాఠశాలకు, వేంపల్లెకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆకాంక్షించారు.

# అంధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



పులివెందుల కదిలించే వార్త జూలై 27

పులివెందుల పట్టణంలోని కచేరీ రోడ్డులో గీతా మందిరం పక్కన ఉన్న శ్రీ వీర నారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో సోమవారం ప్రత్యేక అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పులివెందులకు చెందిన రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్, స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.ఎస్.ఎస్. కుమారుడు మోహిత్ రాయల్కు ఒడిశాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రూర్కేలాలో సీటు లభించిన సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ ఆర్.ఎస్.ఎస్. మిత్రుడు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ చక్రపాణి మరియు డాక్టర్ ఆర్.ఎస్.ఎస్. గురువు, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ చక్రపాణి మాట్లాడుతూ, "మానవ సేవయే మాధవ సేవ. అన్నం పరబ్రహ్మ స్వరూపం. ప్రతి ఒక్కరూ తమ వంతుగా అవసరమైన వారికి సహాయం చేయాలి" అనిపిలుపునిచ్చారుఅనంతరం ఆశ్రమ నిర్వాహకులు రామ్మోహన్తో డాక్టర్ ఆర్.ఎస్.ఎస్. మాట్లాడారు. త్వరలో ఆశ్రమంలోని అంధులకు దుస్తులు, బెడ్‌షీట్లు తదితర అవసరమైన వస్తువులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ సభ్యులు, ఆహ్వానితులు, స్థానిక ప్రముఖులు పాల్గొని మోహిత్ రాయల్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్యాస్ వినియోగదారులు కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలి

**- కేవైసీ పూర్తి చేయకుంటే రీఫిల్ బుకింగ్ నిలిపివేత**
**- శ్రీ సాయి హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం**




పులివెందుల కదిలించే వార్త జులై 27:

ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని, లేనిపక్షంలో ఇకపై గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రక్రియ నిలిపివేయబడుతుందని స్థానిక శ్రీ సాయి హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. గ్యాస్ కనెక్షన్ కలిగిన అసలు వినియోగదారుడు మరణించి ఉంటే,వారి కుటుంబ సభ్యులు లేదా వారసులు తమ పేరు మీదకు ఆ కనెక్షన్‌ను బదిలీ (మార్చుకొని) చేయించుకుని, కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు.?అర్హులైన వినియోగదారులు పులివెందులలోని నారాయణ కాలేజ్ మెయిన్ గేట్ ఎదురుగా ఉన్న శ్రీ సాయి హెచ్‌పీ గ్యాస్ కార్యాలయానికి వచ్చి వెంటనే కేవైసీ నమోదు చేసుకోవాలని ఏజెన్సీ నిర్వాహకులు కోరారు.కేవైసీ కు ?ఆధార్ కార్డు,?గ్యాస్ పాస్ బుక్ జిరాక్స్ తీసుకురావాల్సిఉంట్టుందన్నారు.వినియోగదారులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఉండటానికి వీలైనంత త్వరగా గ్యాస్ ఆఫీస్‌కు వచ్చి కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని శ్రీ సాయి హెచ్‌పీ గ్యాస్ యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

# రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్

**- ఎన్నికల్లో అల్లర్లు చేస్తే ఉక్కుపాదంతో అణచివేత..**
**- సీఐ శాంతిలాల్ హెచ్చరిక**

లింగాల కదిలించే వార్త జులై 27 స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో లింగాల మండలంలో శాంతిభద్రతల పరిరక్షణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎస్పీ నచకేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, డీఎస్పీ మురళి నాయక్ సూచనలతో సీఐ శాంతిలాల్ రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా, ఘర్షణలకు దిగినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని సీఐ శాంతిలాల్ స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.ఎక్కడైనా ఏ సమస్య తలెత్తినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలి. అర్ధరాత్రి సమయంలోనైనా పోలీసులు అందుబాటులో ఉంటారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఘర్షణలకు దిగితే ఉక్కుపాదంతో అణచివేస్తాం" అని హెచ్చరించారు.ఎస్పీ ఆదేశాలు ఇప్పటికే స్పష్టంగా ఉన్నాయని, గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసులు




ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తున్నారని, ప్రతి గ్రామంలో శాంతి, సామరస్యం, స్నేహభావం నెలకొనేలా ప్రజలు సహకరించాలని సీఐ శాంతిలాల్ కోరారు.

# డీఎస్సీ వివాదం... జవాబు చెప్పాల్సిందే !

**- కేంద్రంలో నైతిక బాధ్యతకు విలువ.. రాష్ట్రంలో మౌనం ఎందుకు..?**
**- డీఎస్సీ గందరగోళానికి నైతిక బాధ్యత వహించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి**
**-- వైఎస్సార్‌సీపీ వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి,జడ్పీటీసీ కోగటం వెంకట బయపు రెడ్డి**

వేముల కదిలించే వార్త జూలై 27 :

దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల నిర్వహణపై విద్యార్థులు చేపట్టిన నిరసనలు,ఆందోళనలు కేంద్రాన్ని కదిలించాయని,నైతిక బాధ్యతకు దేశంలో విలువ ఇస్తున్నప్పుడు రాష్ట్రంలో డీఎస్సీ వ్యవహారంపై తలెత్తిన వివాదాలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎందుకు సమాధానం చెప్పడం లేదని వైఎస్సార్‌సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివారెడ్డి,జడ్పీటీసీ కోగటం వెంకట బయపు రెడ్డి ప్రశ్నించారు.వేముల మండల కేంద్రంలోని స్థానిక వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో డీఎస్సీ నిర్వహణపై వ్యక్తమైన అభ్యంతరాలు,అభ్యర్థుల ఆందోళనలు ప్రభుత్వ పనితీరుపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తాయని అన్నారు.ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి శ్రమించిన వేలాది మంది నిరుద్యోగ యువత ఆశలను ప్రభుత్వం నిరాశగా మార్చిందని ఆరోపించారు.ఢిల్లీలో విద్యార్థుల గళం వినిపిస్తే ప్రభుత్వం స్పందిస్తుంది.మరి ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల కన్నీళ్లు, నిరుద్యోగ యువత ఆవేదన ప్రభుత్వానికి కనిపించడం లేదా..? అని వారు ప్రశ్నించారు.విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత ఉన్న మంత్రి, శాఖలో తలెత్తిన వివాదాలపై ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వకుండా మౌనం పాటించడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు.డీఎస్సీ నిర్వహణలో చోటుచేసుకున్న అంశాలపై హైకోర్టు పర్యవేక్షణలో లేదా



స్వతంత్ర నిపుణుల కమిటీతో సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తు కంటే పదవులు గొప్పవి కావు. ఉద్యోగాల కోసం జీవితాన్ని పణంగా పెట్టిన యువత ఆశలను వమ్ము చేస్తే ప్రజలు ఎప్పటికీ క్షమించరు. డీఎస్సీ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి అని వైఎస్సార్‌సీపీ నేతలు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ మల్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, మండి మాఫిర, బస్సు సుబ్బారెడ్డి, పోరెడ్డి రాఘవరెడ్డి, అమ్మాయిగారి పల్లె రాఘవరెడ్డి,ఎర్ర గొర్ల చలపతి, గండి నాగభూషణం,గంగిరెడ్డి, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శం: డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

**- వేంపల్లె లో ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం 11వ వర్ధంతి నిర్వహణ**

వేంపల్లె (కదిలించే వార్త)జూలై 27: భారత మాజీ రాష్ట్రపతి, భారత క్షిపణి పితామహుడు, భారతరత్న స్వర్గీయ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకం, అనుసరణీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు.సోమవారం వేంపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం 11వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం తులసి రెడ్డి మాట్లాడుతూ, "కలలు కనండి... వాటిని సాకారం చేసుకోండి" అనే అబ్దుల్ కలాం సందేశం దేశ యువతకు చిరస్థాయిగా స్ఫూర్తినిచ్చిందన్నారు. జీవితాంతం విద్యార్థిగా కొనసాగిన కలాం సేవలకు గుర్తింపుగా ఆయన జన్మదినమైన అక్టోబర్ 15ను ఐక్యరాజ్యసమితి ప్రపంచ విద్యార్థి దినోత్సవంగా గుర్తించడం విశేషమని పేర్కొన్నారు.స్వయంకృషి, అంకితభావం, ప్రతిభతో ఒక సామాన్యుడు అసామాన్యుడిగా ఎదగవచ్చని, రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు అబ్దుల్ కలాం చేసిన ప్రయాణం యువతకు ఆదర్శమని కొనియాడారు. పేపర్ బాయ్‌గా జీవితాన్ని ప్రారంభించి దేశ అత్యున్నత పదవిని అలంకరించిన ఆయన జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్



నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రి, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొని అబ్దుల్ కలాంకు ఘనంగా నివాళులర్పించారు.

# ప్రజల వద్దకు.. ప్రతి ఇంటికి సంక్షేమం కార్యక్రమానికి శ్రీకారం

**- 6వ వార్డులో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించిన టీడీపీ నేతలు**



వేంపల్లె (కదిలించే వార్త), జూలై 27:

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజల వద్దకు.. ప్రతి ఇంటికి సంక్షేమం" కార్యక్రమాన్ని వేంపల్లి పట్టణంలో స్థానిక టీడీపీ నాయకులు మండల కన్వీనర్ రామమునిరెడ్డి, స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ప్రారంభించారు. పట్టణంలోని 6వ వార్డు పరిధిలోని కత్తి వీధిలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ప్రజలకు తెలియజేస్తూ, ఇప్పటికే అందుతున్న పథకాల లబ్ధిని వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం ప్రతి ఇంటికీ చేరాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువత మరియు 6వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# దగా డీఎస్సీపై లోకేష్ రాజీనామా చేయాలి: వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు రహమతుల్లా ఖాన్

**- జూలై 28న కడపలో జరిగే నిరసనకు యువకులు, విద్యార్థులు భారీగా తరలిరావాలని పిలుపు**



వేంపల్లె (కదిలించే వార్త), జూలై 27:

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ నియామక ప్రక్రియలో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ, దీనిపై నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు రహమతుల్లా ఖాన్ డిమాండ్ చేశారు.వేంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో మెగా డీఎస్సీ నిర్వహిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతను మోసం చేసే విధంగా డీఎస్సీ నిర్వహించిందని విమర్శించారు. డీఎస్సీ నియామక ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపి, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28న నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో భాగంగా కడపలో జరిగే ఆందోళనకు యువకులు, విద్యార్థులు, నిరుద్యోగులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రహమతుల్లా ఖాన్ పిలుపునిచ్చారు.నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, డీఎస్సీ అవకతవకలపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బాబా షరీఫ్, విశ్వనాథ్ యాదవ్, కొట్లూరు సుదర్శన్, కమతం రాజా, సుభాన్, సాగర్, ప్రశాంత్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ సేవలపై ఫీడ్‌బ్యాక్‌కు క్యూఆర్ కోడ్

**- ఎంపీడీఓ వై. రామచంద్రారెడ్డి**



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త జులై 27ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పి. జి. ఆర్. ఎస్ ద్వారా అందుతున్న సేవలపై ప్రజల అభిప్రాయాల సేకరణకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన క్యూఆర్ కోడ్‌ను ప్రజలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఎంపీడీఓ వై. రామచంద్రారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ సమావేశాలకు వచ్చి వినతులు, ఫిర్యాదులు సమర్పించే అర్జీదారులు... అక్కడ ఏర్పాటు చేసిన పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌ను తమ మొబైల్ ఫోన్ల ద్వారా స్కాన్ చేసి అభిప్రాయాలను నమోదు చేయాలన్నారు. ప్రజలు ఇచ్చే ఫీడ్‌బ్యాక్ ఆధారంగా అధికారుల స్పందన, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ క్యూఆర్ కోడ్‌లను మండల కార్యాలయం, గ్రామ/వార్డు సచివాలయాలు, హెల్ప్ డెస్కులు మరియు ఫిర్యాదు కౌంటర్ల వద్ద అందుబాటులో ఉంచామని, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# కరాటే విజేతలకు ఘన సత్కారం




బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త జూలై 27

విశాఖపట్నంలో ఈ నెల 26న నిర్వహించిన 20వ ఏపీ స్టేట్ కెన్యూ ర్యూ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్--2026 పోటీల్లో బ్రహ్మంగారిమఠం ప్రాంత విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. విజేతలకు సోమవారం స్థానికంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసా పత్రాలను ఘనంగా అందజేశారు. పోటీల్లో అండర్--12 విభాగంలో వై.లిఖిత్ రెడ్డి స్వర్ణ పతకం (గోల్డ్) సాధించగా, అండర్--14 విభాగంలో నూతి వీర యశ్వంత్ రజత పతకం (సిల్వర్), అండర్--9 విభాగంలో జి.ద్రాక్షాయని కాంస్య పతకం (బ్రాంజ్) కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, బ్లాక్ బెల్ట్ 4త్ డాన్ లైసెన్స్ కోచ్ జీవీఎస్ శర్వాణి ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన క్రీడాకారులు ఈ విజయాలు సాధించడం అభినందనీయమన్నారు. కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, భవిష్యత్తులో వీరు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి, వీరబ్రహ్మేంద్ర స్వామి మఠాధిపతి సోదరుడు శ్రీ దత్తాత్రేయ స్వామి, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు అయ్యపు సురేష్ బాబు, గొడ్లవీటి సుబ్రహ్మణ్యం, మలినేని రామయ్య, పెంచల్ రెడ్డి, ఇటుకల ప్రసాద్ గౌడ్, పరిపూరణాచారి, బోలా సుబ్బయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం పార్టీ
## అపూర్వ ప్రజాదరణ... ఘన స్వాగతం పలికిన వార్డు ప్రజలు

తిరుపతి రూరల్ కదిలించే వార్త 27 జూలై

తిరుపతిలో నియోజకవర్గ పరిధిలోని క్లస్టర్-1, వార్డులో సోమవారం నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమానికి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ పనబాక లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తిరుపతి ఇంచార్జ్ జేబీ శ్రీనివాసులుఈ సందర్భంగా వార్డు ప్రజలు డాక్టర్ పనబాక లక్ష్మి హారతులు, టెంకాయలతో ఘన స్వాగతం పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా డాక్టర్ పనబాక లక్ష్మి మాట్లాడుతూ, "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేసిన ప్రతి అభివృద్ధి పనిని, ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల గడప వద్దకే తీసుకెళు న్నామని, ప్రజల ఆశీర్వాదంతో పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహ యాదవ్ సదాశివ రుద్రకోటి తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జేబీ శ్రీనివాస్ , మహేష్ యాదవ్ కృష్ణ యాదవ్ శ్రీనివాసులు క్లస్టర్ ఇన్‌చార్జీలు, వార్డు నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# హాస్టల్ విద్యార్థులకు డెంగ్యూ పై ప్రత్యేక అవగాహనా

**- సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య**

పులివెందుల కదిలించే వార్త జూలై 27

పులివెందుల అర్బన్ పరిధిలోని ప్రభుత్వ గిరిజన సమీకృత బాలికల వసతి గృహంలో 'డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల' సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఆయన వివరిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుపై డెంగ్యూ చూపే ప్రభావాన్ని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సిద్ధయ్య మాట్లాడుతూ... "డెంగ్యూ జ్వరం వస్తే విద్యార్థులు రోజువారీగా స్కూల్‌కు వెళ్లడం కష్టమవుతుంది. దీనివల్ల ఉపాధ్యాయులు చెప్పే ముఖ్యమైన పాఠాలను వినే అవకాశం కోల్పోతారు. రోజులు తరబడి బడికి దూరమవ్వడం వల్ల చదువులో వెనుకబడిపోయే ప్రమాదం ఉంది. అందుకే ప్రతి విద్యార్థి దోమ కాటుకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి" అని తెలిపారు. సాధారణ దోమల లాగా కాకుండా డెంగ్యూని వ్యాప్తి చేసే 'ఈడిస్' రకం దోమలు ప్రధానంగా పగటిపూటే (ఉదయం, సాయంత్రం వేళల్లో) కుడతాయని, కాబట్టి చదువుకునే సమయంలో మరియు ఆడుకునేటప్పుడు కాళ్లు, చేతులు పూర్తిగా కప్పేలా పొడవాటి దుస్తులు ధరించాలని ఆయన సూచించారు. హాస్టల్ విద్యార్థులకు అందించిన ముఖ్య సూచనలు:నీటి నిల్వలపై జాగ్రత్త: డెంగ్యూ దోమలు మంచి నీటిలోనే గ్రుడ్లు పెట్టి పెరుగుతాయి. కాబట్టి హాస్టల్లోని బకెట్లు, డ్రమ్ములు, వాటర్ కూలర్లలో నీటిని రోజులు తరబడి నిల్వ ఉంచకూడదు. డ్రై డే పాటించాలి: వారానికి ఒకరోజు హాస్టల్‌లోని నీటి పాత్రలను ఖాళీ చేసి, బాగా తోమి ఆరబెట్టిన తర్వాతే కొత్త నీటిని నింపుకోవాలి. పరిసరాల శుభ్రత: హాస్టల్ ఆవరణలో వాటర్ బాటిళ్లు, ప్లాస్టిక్ కప్పులు, కొబ్బరి బొబ్బలు పడేయకూడదు. వర్షపు నీరు



వాటిలో చేరితే దోమలు త్వరగా వ్యాప్తి చెందుతాయి. దోమతెరల వినియోగం: రాత్రిపూట పడుకునే సమయంలో తప్పనిసరిగా దోమతెరలు వాడాలి. లక్షణాలు ఉంటే తక్షణమే చెప్పాలి: జ్వరం, తీవ్రమైన తలనొప్పి లేదా ఒళ్లు నొప్పులు అనిపిస్తే సమయం వృథా చేయకుండా వెంటనే హాస్టల్ వార్డెన్ దృష్టికి తీసుకెళ్లి వైద్య సహాయం పొందాలి. ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణించగలమని, హాస్టల్‌ను డెంగ్యూ రహితంగా మార్చడంలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త శేషగిరి నాయక్ వసతి గృహ సంక్షేమాధికారి శ్రీమతి లక్ష్మి గారు హాస్టల్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం.. అభివృద్ధే మా లక్ష్యం!

**- కూటమి రెండేళ్ల పాలనా సంబరాల్లో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**

**- శ్రీరామ్ నగర్‌లో ముమ్మర ఇంటింటి ప్రచారం.. రూ.25 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

మైదుకూరు, బ్రహ్మంగారి మఠం కదిలించే వార్త జులై 27

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఆయన ముమ్మర ఇంటింటి ప్రచారం నిర్వహించారు.సోమవారం మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు శ్రీరామ్ నగర్ (హైస్కూల్ ఎదురుగా)లో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలను, చేపట్టిన మౌలిక వసతుల కల్పనను ప్రజలకు విడమరిచి చెప్పారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, వాటి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### రూ. 25 లక్షలతో మౌలిక వసతులు

అనంతరం, డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ డి. ఎం. ఎఫ్ గ్రాంట్ కింద కేటాయించిన రూ. 25 లక్షల నిధులతో 13వ వార్డులో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పనులు త్వరలోనే పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వస్తాయని, వార్డులో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మైదుకూరు నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు నరసింహులు, కూటమి ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వార్డు ప్రజలు మరియు వివిధ శాఖల అధికారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ 22వ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశం

**- అన్ని అజెండా అంశాలకు ఏకగ్రీవ ఆమోదం**

మంగళగిరి/పులివెందుల కదిలించే వార్త జులై 27:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ 22వ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశం మంగళగిరిలోని అకాడమీ ప్రధాన కార్యాలయంలో గౌరవ చైర్మన్ ఫారూఖ్ షిబ్లీ అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ సమావేశంలో అజెండాలోని అన్ని కీలక అంశాలపై సమగ్రంగా చర్చించి,బోర్డు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యులైన మైనారిటీ వెల్ఫేర్ సెక్రటరీ/కమిషనర్ చిత్తూరి శ్రీధర్, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ సెక్రటర జంపాని శివయ్య,ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్ పఠాన్ ఖాదర్ ఖాన్,బోర్డు సభ్యులు మెహబూబ్ బాషా మరియు ఉర్దూ అకాడమీ డైరెక్టర్/సెక్రటరీ మహమ్మద్ నిజాముద్దీన్ తదితరులు హాజరయ్యారు.ఉర్దూ భాషాభివృద్ధి,మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి, కంప్యూటర్ శిక్షణా కేంద్రాల బలోపేతం,ఉర్దూ గ్రంథాలయాల అభివృద్ధి, సేవా నియమావళి,కారుణ్య నియామకాలు,సాహిత్య ప్రచురణలు మరియు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై బోర్డు కీలక తీర్మానాలు చేసింది.ఉర్దూ ఘర్-కమ్-షాదీఖానాల సమర్థవంతమైన నిర్వహణ, ఆదాయ వృద్ధి,ఆస్తుల పరిరక్షణ మరియు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రస్తుత జి.ఓ.లలో అవసరమైన సవరణల కోసం ప్రభుత్వానికి ప్రత్యేక ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించారు.?రాష్ట్రంలోని 36 కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ల కోసం పరికరాల కొనుగోలు నిమిత్తం నిధులు విడుదల చేసినప్పటికీ,సరఫరాలో ఆలస్యం కావడంపై బోర్డు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.సరఫరా చేయని పరికరాల నిధులను వెంటనే తిరిగి చెల్లించాలని ఎపిటీఎస్ కు లేఖ



రాయాలని,అవసరమైతే ప్రత్యామ్నాయ కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని తీర్మానించింది.రాష్ట్రంలోని 36 కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్లలో 2026 ఆగస్టు 15వ తేదీ నుండి ఎడిసిఎ మరియు మల్టీ లాంగ్వేజ్ డీటీపీ కోర్సులను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రారంభించాలని బోర్డు స్పష్టం చేసింది.?సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను త్వరితగతిన అమలు చేయడానికి,ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించడానికి మరియు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకునేందుకు డైరెక్టర్/సెక్రటరీకి బోర్డు పూర్తి అధికారాలను అప్పగించింది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 324 అర్జీలు

**- ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి**

**- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 27 జూలై

తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీల ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, జిల్లా రెవిన్యూ అధికారి నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు అర్జీల స్వీకరణ శాఖల వారీగా అర్జీల వివరాలురెవిన్యూ -177, పంచాయితీ రాజ్ -24, హోం శాఖ- 21, స్వర్ణ వార్డు/స్వర్ణ గ్రామం -18, రూరల్ డెవలప్మెంట్ -11, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -10, సర్వే శాఖ -9, విద్యుత్ శాఖ- 8, సివిల్ సప్లైస్- 8, సెర్ప్ -7,స్కూల్ ఎడ్యుకేషన్ -7, తుడా -3, కుటుంబ సంక్షేమ శాఖ -3, హౌసింగ్ -3, జల వనరుల శాఖ -2, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ -1, సెకండరీ హెల్త్ -1,



రిజిస్ట్రేషన్ శాఖ -1, గనులు మరియు భూగర్భజలాల శాఖ -1, ఆర్టిసి- 1 మత్స్య శాఖ- 1, టూరిజం -1, మెప్మా- 1, ఫారెస్ట్- 1, ఐసిడిఎస్- 1, బి సి వెల్ఫేర్ -1, చెరుకు పరిశ్రమ- 1, ఎండోమెంట్ -1 మొత్తం 324 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# తిరుపతిలో ఘనంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి

తిరుపతి రూరల్ కదిలించే వార్త 27 జూలై

తిరుపతిలోభారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, "మిస్సైల్ మ్యాన్" డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా తిరుపతిలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు.శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు అబ్దుల్ కలాం అని కొనియాడారు.అబ్దుల్ కలాం చూపిన మార్గంలో నడుస్తూ దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్, బిజెపి నార్త్ మండల అధ్యక్షులు లోక ప్రభాకర్ నాయుడు, బిజెపి సెంట్రల్ మండల ఉపాధ్యక్షులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి,, బిజెపి సీనియర్ నాయకులు పెరియర్ స్వామి రామ్ కుమార్, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు విగ్రహాల కళ్యాణి, మోతపల్లి గురునాథ నాయుడు, ఉమామహేశ్వరరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 27 జూలై

తిరుపతినగర అభివృద్ధికి సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు ఇచ్చిన ప్రతి ఎన్నికల హామీని నెరవేరుస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. నగరంలోని పలు ప్రాంతాలు 22ఏ కింద ఉన్నాయని వీటిని వీలైనంత త్వరగా తొలగిస్తామని ఆయన చెప్పారు. సోమవారం ఉదయం ఒకటవ డివిజన్ లోని కొత్తపల్లి పరిధిలోని మస్తాన్ నాయుడు ప్లాట్స్, రవీంద్రనగర్ లలో 71 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎఫ్.ఏ.సి శారదా దేవి లు ప్రారంభించారు.రవీంద్ర నగర్ లో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలిపారు. రవీంద్రనగర్ లో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. నగర పరిధిలోని చెరువుల పూడిక తీసి సుందరంగా చేయడంతో పాటు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో మాస్టర్ ప్లాన్ రోడ్డును వేసి నగరంలోని అంతర్గత రోడ్లను మరిచారని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. శ్యాంసుందర్, డీఈ రమణ, మాజీ కార్పొరేటర్ ఎస్.కే.బాబు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం ఎదుర్కొనేందుకు పీఎండీఎస్ పద్ధతులపై అవగాహన

**- ఉద్యాన పంటల సంరక్షణకు ఐదు కీలక యాజమాన్య సూచనలు -- రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణ**





వేంపల్లె (కదిలించే వార్త), జూలై 27:

ఎల్‌నినో ప్రభావం, భూగర్భ జలాల మట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో ఉద్యానవన పంటలను రక్షించేందుకు అనుసరించాల్సిన పీఎండీఎస్ యాజమాన్య పద్ధతులపై ఉద్యానవన శాఖ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. సోమవారం స్థానిక ఉద్యానవన కార్యాలయంలో వేంపల్లె, చక్రాయపేట, వీఎన్ పల్లి, ఎర్రగుంట్ల మండలాల రైతు సేవా కేంద్రాల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందించారు.ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొని ఉద్యాన పంటలను సంరక్షించేందుకు రైతులు పాటించాల్సిన ఐదు కీలక యాజమాన్య పద్ధతులను వివరించారు. వర్షాలు కురిసే ముందు పొడి భూముల్లోనే విత్తనాలు విత్తడం ద్వారా అందుబాటులో ఉన్న తేమను వినియోగించుకుని మెరుగైన మొలకలు సాధించవచ్చని తెలిపారు.అలాగే మామిడి, చీనీ, నిమ్మ వంటి ఉద్యాన పంటల తోటల్లో వీడ్ మ్యాట్ వినియోగించడం వల్ల నేలలో తేమ నిల్వ ఉండటంతో పాటు నీటి ఆవిరి తగ్గి మొక్కలకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై కూడా రైతులకు అవగాహన కల్పించాలని రైతు సేవా కేంద్రాల సిబ్బందికి సూచించారు.పది ఎకరాల లోపు రైతులకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులు అందిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే పంటల బీమా ప్రీమియం చెల్లింపునకు ఈ నెలాఖరే గడువుగా ఉన్నందున రైతులు తప్పనిసరిగా బీమా ప్రీమియం చెల్లించి తమ పంటలను నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పీఎండీఎస్ ట్రైనర్ ప్రతాప్, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఢిల్లీ పోరాటంలో విద్యార్థులపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేసే వరకు పోరాటం

**- నీట్ పేపర్ లీకేజీ గొల్ల చనిపోయిన కుటుంబాలను ఆర్థిక భరోసాతో ఆదుకోవాలి**

**- విశ్వసనీయతను కోల్పోయిన నేషనల్ టెస్ట్ ఏజెన్సీని తక్షణం రద్దు చేయాలి.**

**- సీసీఐ జిల్లా కార్యదర్శి**

**- గాలి చంద్ర ...**



కడప జులై. 27 కదిలించే వార్తకేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం జెన్ - జీ యువతర విజయమని , చరిత్రలో నిలిచిపోయే చారిత్మక ఘట్టం ఈ పోరాటం ,ఈ ఉద్యమం లో పాల్గొన్న విద్యార్థులకు,యువతరానికి ,మద్దతు తెలిపిన అందరికీ సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అభినందనలుతెలిపారు. నీట్ లీక్ వల్ల ఆత్మహత్య చేసుకున్న 22 మంది విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం కేంద్ర ప్రభుత్వం చెల్లించాలి.భవిష్యత్తు లో ఎప్పుడైనా పేపర్ లీక్ అయ్యే అవకాశం ఉందని దీనికి ప్రధాన బాధ్యత వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రద్దు చేయాలని,ఏ పరీక్షలు అయిన పారదర్శకంగా నిర్వహించాలి విద్యా వ్యవస్థ ను కార్పొరేట్ కు దూరంగా ఉంచాలి లేనిచో విద్యార్థులు,యువతరం అనేక సంఘాలు,రంగాలు వారితో మున్ముందు మరిన్ని తీవ్ర ప్రతిఘటనలు కేంద్రం ఎదుర్కొనవలసి ఉంటుందన్నారు... ఈ కార్యక్రమంలో ఏం. వి సుబ్బారెడ్డి,కె. సి బాదుల్లా, జీ.వేణుగోపాల్,జీ.ఓబులేసు, ఎన్.విజయలక్ష్మి,, మద్దిలేటి,మునేయ్య , సుధాకర్,అరుణ్, రెడ్డి,లింగన్న ,నారాయణ ,పకీరప్ప ,సుబ్బారాయుడు ,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# కమల్ అమృత్ వాణి-209



ఐక్యేన బధ్యతే శక్తిర్భేదేన వినశ్యతి।
కుటుంబసౌఖ్యమైక్యేన చిరకాలం ప్రవర్తతే॥
తాత్పర్యం.

ఐక్యత ఉన్న చోట బలం ఉంటుంది.విభేదాలు కుటుంబాలను బలహీనపరుస్తాయి.పరస్పర ప్రేమ కుటుంబానికి ప్రాణం.ఒకరి భావాలను మరొకరు గౌరవించాలి.సహనం కుటుంబ సౌఖ్యాన్ని పెంచుతుంది.కలిసి నిలిచిన కుటుంబం ఏ కష్టాన్నైనా ఎదుర్కొంటుంది.ఐక్యతతో ఆనందం రెట్టింపవుతుంది. కుటుంబ సామరస్యమే సమాజానికి ఆదర్శం.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డి త్వరగా కోలుకోవాలని కడప సిఎస్ఐ క్రైస్ట్ చర్చిలో డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి ప్రత్యేక ప్రార్థనలు

కడప, జూలై 27 కదిలించే వార్త

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షురాలు శ్రీమతి వై.ఎస్. షర్మిలా రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకుని తిరిగి ప్రజా జీవితంలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ సోమవారం కడపలోని సిఎస్ఐ క్రైస్ట్ చర్చిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా చర్చి పాస్టర్ శాంతి స్వరూప్ షర్మిలా రెడ్డి త్వరగా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని, ప్రజాసేవను మరింత ఉత్సాహంగా కొనసాగించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాంగ్రెస్ నాయకులు కూడా ఆమె త్వరగా కోలుకుని ప్రజల మధ్యకు రావాలని దేవునికి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కడప కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శులు షామీర్ హుస్సేన్, పాల్ సుధాకర్, 43వ డివిజన్ ఇన్‌చార్జి జబీర్ అలీ పాల్గొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.



## సీపీఎం నేత, ప్రజాశక్తి డిప్యూటీ ఎడిటర్ రాంభూపాల్ కుమారుడి వివాహానంతరం నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





అనంతపురం, కదిలించే వార్త, జులై 27 :సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు, ప్రజాశక్తి డిప్యూటీ ఎడిటర్ రాంభూపాల్, సావిత్రి కుమారుడు నిఖిల్, సాహితీల వివాహం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ నేపథ్యంలో సోమవారం అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ నూతన వధూవరుల నివాసానికి వెళ్లి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లాలో కొత్తగా 330 పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు భారత ఎన్నికల సంఘం ఆమోదం

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

Rationalization of Polling Stations

| Sl. No. | AC No. & AC Name | No of PS Existing Polling Stations | No of PS Change of Location Proposed | No of PS Change of Nomenclature Proposed | No of Creation of New polling stations proposed | No of Deletion or Merging of PSs | Total Polling Stations as on now after creation of new polling stations |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 148-Rayadurg | 296 | 3 | 2 | 47 | 0 | 343 |
| 2 | 149-Uravakonda | 260 | 1 | 0 | 26 | 0 | 286 |
| 3 | 150-Guntakal | 276 | 0 | 0 | 71 | 0 | 347 |
| 4 | 151-Tadpatri | 274 | 0 | 0 | 47 | 0 | 321 |
| 5 | 152-Singanamala (SC) | 293 | 10 | 0 | 21 | 0 | 314 |
| 6 | 153-Anantapur Urban | 285 | 30 | 2 | 70 | 0 | 355 |
| 7 | 154-Kalyandurg | 261 | 1 | 3 | 21 | 0 | 282 |
| 8 | 155-Raptadu | 281 | 3 | 0 | 27 | 0 | 308 |
| | Total | 2226 | 48 | 7 | 330 | 0 | 2556 |

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, జులై 27 :

– అనంతపురం జిల్లాలో కొత్తగా 330 పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు సంబంధించి ప్రతిపాదనలు పంపగా, భారత ఎన్నికల సంఘం ఆమోదం లభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 8 నియోజకవర్గాల పరిధిలో 2,226 పోలింగ్ కేంద్రాలు ఉండగా, పోలింగ్ కేంద్రాల స్థల మార్పునకు సంబంధించి 48, నామకరణ మార్పునకు సంబంధించి 7 కేంద్రాలకు, 330 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలను పంపించడం జరగగా, ఇందుకు సంబంధించి సోమవారం సాయంత్రం భారత ఎన్నికల సంఘం (జుజ×) ఆమోదం లభించడం జరిగిందని తెలిపారు. కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తర్వాత ఇప్పటి వరకు ఉన్న మొత్తం పోలింగ్ కేంద్రాలు కొత్తవి 330తో కలుపుకుని జిల్లాలో పోలింగ్ కేంద్రాలు 2,556 చేరుకుంటాయని తెలిపారు.

## కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ని కలిసిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి

అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, జులై 27 :కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు ఆమలినేని సురేంద్రబాబు ను జిల్లా వైద్యాధికారి కట్టా వెంకటేశ్వర్లు కలిసి పరిచయం చేసుకున్నారు. జిల్లాలో ఎమ్మెల్యేలను కలుసుకుంటున్న కార్యక్రమంలో భాగంగా కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే ను కూడా మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.



# జాబ్ మేళా బస్ స్టాప్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 27 జూలై తిరుపతి జిల్లా కలెక్టర్, డా. ఎస్. వెంకటేశ్వర్, చేతుల మీదుగా తిరుపతి మరియు శ్రీకాళహస్తిలో నిర్వహించనున్న జాబ్ మేళాల పోస్టర్ల ఆవిష్కరణ.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ూూూజ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ మరియు సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో 30-07-2026 (గురువారం) శ్రీకాళహస్తి లో మరియు తిరుపతి 03- 08- 2026 సోమవారం నిర్వహించనున్న రెండు జాబ్ మేళాల పోస్టర్లను ఈరోజు తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, కలెక్టరేట్‌లో ఆవిష్కరించారుఈ జాబ్ మేళాలు క్రింది వేదికలలో నిర్వహించబడనున్నాయి:1.ఎస్.వి.ఏ. గవర్నమెంట్ కాలేజ్ (మెన్స్), శ్రీకాళహస్తి ఉదయం 8:30 గంటలకు,30-07-20262.ఎస్.వి.సి.సి. డిగ్రీ కళాశాల, బాలాజీ కాలనీ, తిరుపతి ఉదయం 8:00 గంటలకు, 03- 08- 2026 ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తిరుపతి జిల్లా మరియు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ జాబ్ మేళాల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.శ్రీ సిటీ, మేనకూరు ూజ్జు, జువీజ క్లస్టర్, తిరుపతి మరియు బెంగళూర్, చెన్నై ప్రాంతాలకు చెందిన ప్రముఖ బహుళజాతి సంస్థలు ఈ జాబ్ మేళాలలో పాల్గొని వివిధ విభాగాలలో ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయని తెలిపారు. అర్హులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారుఅర్హతలు:10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీటెక్, లేదా పీజీ ఉత్తీర్ణులైన యువతీ యువకులు పాల్గొనవచ్చు.వయస్సు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపల జీతము: 18 వేల నుంచి వారి అర్హతలు తగ్గట్టు 30 వేల వరకు నెలకు ఇవ్వబడును.అభ్యర్థులు ముందస్తుగా Naipunyam Portal




ద్వారా నమోదు చేసుకొని, దీబఆశ్రీస్‌శీబతీ =వంబఎవ ద్వారా ప్రొఫైల్ పూర్తి చేసి, సంబంధిత కంపెనీలకు అప్లై చేయాలని సూచించారు. స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు.రిజిస్ట్రేషన్ లింక్https://naipunyam.ap.gov.in/మరిన్ని వివరాలకు:. 7989509540. 7013509543. 9988853335 (కాల్ సెంటర్)ఈ కార్యక్రమంలో శ్రీ. చంద్రశేఖర్ , జిఎం, ఇండస్ట్రీస్, శ్రీ. విజయ భరత్ రెడ్డి ,౹వీూూ××జ, శ్రీమతి. శారదా దేవి, మున్సిపల్ కమిషనర్, తిరుపతి , శ్రీమతి సుశీల దేవి డిపిఓ, శ్రీ మురళీకృష్ణ, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, శ్రీ. టి. ఎన్. శోభన్ బాబు, పి డి ఆర్ డి ఏ, ఆర్. లోకనాథం, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, పి. మురళీకృష్ణ జ=ూ, సునేష్ బాబు చీూ. షేక్ సులేమాన్ భాష (Placement Officer) మరియు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు

# కడప పాత బస్టాండ్ దుస్థితిపై కాంగ్రెస్ ఆందోళన -- వెంటనే ఆధునీకరణ చర్యలు చేపట్టాలి

**- కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య**

కడప, జూలై 27 కదిలించే వార్త

కడప నగరంలోని పాత ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రజలకు అందుతున్న సౌకర్యాలను సోమవారం కడప కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా బండి జకరయ్య మాట్లాడుతూ, పాత బస్టాండ్‌లో అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉందని, బస్సుల పార్కింగ్ ప్రదేశంలో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల దుర్వాసన వ్యాపించి ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఆర్టీసీ క్యాంటీన్ అత్యంత అధ్వాన్నంగా ఉండటంతో పాటు, మరుగుదొడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండి ప్రయాణికులు వాటిని వినియోగించలేని స్థితి నెలకొన్నదని విమర్శించారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు ఉపయోగించే బస్టాండ్‌లో కనీస పారిశుద్ధ్య ప్రమాణాలు కూడా పాటించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.కడప నగరాన్ని మాస్టర్ ప్లాన్ పరిధిలోకి తీసుకొస్తూ 2023లో జారీ చేసిన జి.ఓ. నెం.39 ప్రకారం నగర అభివృద్ధి చర్యలు వేగవంతం కావాల్సి ఉన్నప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి కనిపించడం లేదని అన్నారు. పాత బస్టాండ్‌ను ఆధునీకరించి, పారిశుద్ధ్యం, తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ తదితర సౌకర్యాలను తక్షణమే మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు. అనంతరం కడప కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన బండి జకరయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు, జిల్లా కలెక్టర్ తరఫున వెంకటపతి కి వినతిపత్రం సమర్పించి, పాత బస్టాండ్ అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేకేసి జిల్లా చైర్మన్ దాసరి శ్రీనివాసులు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా ఖాన్, కేకేసి నగర చైర్మన్ షామీర్ హుస్సేన్, 43వ డివిజన్ ఇంచార్జ్ జాబీర్ అలీ, డీసీసీ ప్రధాన కార్యదర్శి పాల్ సుధాకర్, డీసీసీ కార్యదర్శి అబు తల్హా, 40వ డివిజన్ ఇంచార్జ్ జహర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి ఛాంపియన్‌షిప్-- 2026లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సందడి

**- విద్యార్థులతో కలిసి క్రీడల్లో పాల్గొని ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే దగ్గుపాటి**



అనంతపురం, కదిలించే వార్త, జులై 27 :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్--2026 కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. అనంతపురంలోని ఆర్ట్స్ కాలేజ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి వివిధ క్రీడా అంశాల్లో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర వికాసానికి ఎంతో అవసరమని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు. ప్రతి విద్యార్థి క్రీడలను జీవితంలో భాగంగా చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభావంతులైన



క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు అమరావతి ఛాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విద్యార్థులతో కలిసి క్రీడల్లో పాల్గొనడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేయగా, క్రీడా ప్రాంగణంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# అనంతపురానికి ఎయిర్‌పోర్టు అవసరం.. పునఃసర్వేతో మార్గం చూపండి

**- : ఉద్యాన పంటల కార్గోకు అనంతలో ఎయిర్‌పోర్టు కీలకం**

**- : కేంద్ర మంత్రి రామ్‌మోహన్ నాయుడిని కోరిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ..**

న్యూఢిల్లీ, కదిలించే వార్త, జూలై 27:

– అనంతపురం జిల్లాలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు ప్రతిపాదనను పరిశీలించాలని కోరుతూ రాష్ట్ర ఆర్థిక ఽ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్‌మోహన్ నాయుడితో సమావేశమై కోరారు. ఈ మేరకు అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గతంలో అనంతపురం జిల్లాలోని కూడేరు పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన సర్వేలో చుట్టుపక్కల కొండలు ఉండడం వల్ల రెండు వైపులా విమానాలు ల్యాండ్ అయ్యే అవకాశం లేదని ఏవియేషన్ అధికారులు నివేదిక ఇచ్చిన విషయాన్ని సమావేశంలో ప్రస్తావించారు. అయితే విశాఖపట్నం పాత విమానాశ్రయంలో అమలు చేసినట్లుగా వన్‌సైడ్ ల్యాండింగ్ విధానంలో రన్‌వే ఏర్పాటు చేసిన తరహాలో కూడేరు ప్రాంతంలో కూడా అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. మరోసారి సమగ్ర సర్వే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రాంతీయ విమానయానాన్ని మరింత విస్తరించేందుకు చేపట్టిన చర్యలను కూడా మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. రాబోయే పదేళ్లలో దేశవ్యాప్తంగా మరో 100 ఎయిర్‌పోర్టులను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఉడాన్ పథకాన్ని అనంతపురానికి వర్తింప చేయాలని పయ్యావుల కోరారు.– అనంతపురం జిల్లా దేశంలోనే ఉద్యాన పంటల సాగులో అగ్రగామి జిల్లాల్లో ఒకటని, పెద్దఎత్తున ఇక్కడి నుంచి వివిధ మార్కెట్లకు తరలుతున్నాయని మంత్రి పయ్యావుల కేశవ్ రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకెళ్లారు.



ఎయిర్‌పోర్టు ఏర్పాటుతో హార్టికల్చర్ కార్గోకు విస్తృత అవకాశాలు ఏర్పడి, రైతులు తమ ఉత్పత్తులను దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు వేగంగా ఎగుమతి చేసే అవకాశం లభిస్తుందని, తద్వారా మెరుగైన గిట్టుబాటు ధరలు లభించి రైతుల ఆదాయం పెరుగుతుందని వివరించారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తోందని, ఈ దిశగా చేపడుతున్న కార్యక్రమాలకు అనంతపురంలో ఎయిర్‌పోర్టు కీలక మౌలిక వసతిగా నిలుస్తుందని పయ్యావుల తెలిపారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి సర్వే నిర్వహించి 30 రోజుల్లో నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు.

# జె.సి. ఉమాదేవి అమ్మ జన్మదినం సందర్భంగా తాడిపత్రి, అనంతపురంలో అన్నదాన కార్యక్రమాలు







అనంతపురం, కదిలించే వార్త, జులై 27 :జె.సి. ఉమాదేవి అమ్మ జన్మదినాన్ని పురస్కరించుకుని తాడిపత్రిలోని శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమం, శ్రీనివాసపురంలో శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య ఆధ్వర్యంలో మిత్రబృందం అన్నదాన కార్యక్రమం నిర్వహించింది. అలాగే అనంతపురం కురుగుంటలోని అందుల ఆశ్రమంలో కూడా వృద్ధులకు అన్నదానం నిర్వహించి జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుల్లెట్ లింగమయ్య మాట్లాడుతూ, తాడిపత్రి ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా ముందుగా గుర్తుకు వచ్చే కుటుంబం జె.సి. కుటుంబమని అన్నారు. ప్రజల పట్ల ఆప్యాయత, సేవాభావంతో ముందుండే ఉమాదేవి అమ్మ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమంలో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజనాలు వడ్డించి వారి ఆశీర్వాదాలు అందుకున్నారు. ఉమాదేవి, జె.సి. ప్రభాకర్ రెడ్డి అన్న కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలతో మరెన్నో సేవా కార్యక్రమాలు కొనసాగించాలని వృద్ధాశ్రమ వాసులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ సభ్యులు, బుల్లెట్ లింగమయ్య మిత్రబృందం, స్థానికులు, సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండేళ్ల పాలనపై ప్రజల హర్షాతిరేకాలు

- ఎమ్మెల్యే దగ్గుపాటికి తొలిరోజు అనూహ్య స్పందన
-ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- భారీ గజమాలతో స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు
- జిల్లా అధ్యక్షుడితో కలిసి ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- ప్రజల్లోకి వచ్చి మా పాలనకు వస్తున్న స్పందన చూడాలన్న దగ్గుపాటి







అనంతపురం, కదిలించే వార్త, జులై 27 :

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన కనిపించింది. అనంతపురం నగరంలోని పాతూరులోని కనకదాసు విగ్రహం వద్ద నుంచి ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, కూటమి పార్టీల నాయకులలు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భారీ గజమాలతో ఆయన్ని సత్కరించారు. అనంతరం ఆయన అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ ముందుకు సాగారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు అందాయి.. నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి మీ స్పందన ఏంటన్నది ఎమ్మెల్యే దగ్గుపాటి తెలుసుకున్నారు. ఇంటింటికి వెళ్తూ ఆయన రెండేళ్లలో చేసిన కార్యక్రమాల గురించి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. గొడ్డలి పార్టీ పాలనలో జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిపోతే ఏడాదిలోపే మళ్ళీ రాష్ట్రాన్ని గాడిలో పెట్టినట్లు వివరించారు. రెండేళ్లలోనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. మొదటి ఐదు సంతకాల్లోనే మెగా డీఎస్సీ, అన్నా క్యాంటీన్లు, పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిల యాక్ట్ రద్దు, యువతకు నైపుణ్యాలు పెంచే కార్యక్రమం వంటి హామీలను నెరవేర్చినట్లు తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆటో డ్రైవర్లకు 15వేలు, అన్నదాత సుఖీభవ అమలు చేశారన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం ఇచ్చామని.. జగన్ రెడ్డి పుస్తకాలు, బెల్టులపై తన పేర్లు వేసుకుని తుగ్లక్ మామయ్యగా మారాడని విమర్శలు చేశారు. గతంలో హంద్రీనీవా ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభిస్తే.. దానిని పూర్తి చేస్తున్నది ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 1800 క్యూసెక్కులు ఉన్న ప్రవాహాన్ని 3500కోట్లు ఖర్చు పెట్టి 100 రోజుల్లోనే 3800క్యూసెక్కుల పెంచారన్నారు. ఇటు తమిళనాడు బార్డర్ లో ఉన్న కుప్పానికి అటు కర్ణాటక బార్డర్ లో ఉన్న మడకశిర వరకు నీరు తీసుకెళ్తున్నారన్నారు. 350కోట్లతో రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఇచ్చారన్నారు. ఈ రెండేళ్లలో తాము చేసిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలు ఏమంటున్నారో వైసీపీ నాయకులు వచ్చి తెలుసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, సంగా తేజస్విని, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, బిజెపి నాయకుడు అశోక్, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి, డివిజన్ ఇంచార్జ్ కుళ్ళాయిస్వామి, టిడిపి జిల్లా కమిటీ నాయకులు కొనంకి గంగారాం, కంతాదేవి, దబ్బర కుమారస్వామి నాయుడు, కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, పోతుల లక్ష్మీనరసింహులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షదుల్లా, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి నాయకులు పావురాల శేఖర్, సుంకన్న, సింగవరం రవి, తోండపునాటి రమేష్, నెట్టెం బాలకృష్ణ, రాయల్ మధు, చేపల హరి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కుష్టు ,ఎయిడ్స్, టీ బీ వ్యాధి నివారణ, నెలవారి సమీక్షా సమావేశం



అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, జులై 27 :

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం లోని జిల్లా కుష్టు ,ఎయిడ్స మరియు టీ బీ వ్యాధి నివారణ విభాగం సిబ్బందికి నెలవారి సమీక్షా సమావేశం ఆ శాఖ అధికారి డాక్టర్ విజయ లక్ష్మిఅధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్ధారణ కోసం కుష్టు వ్యాధి కేసులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఇంకా దాగి ఉన్న కేసులను ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలు ఏర్పాటు చేసి ఇంటింటి సర్వే ద్వారా పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ మరియు నిరోధక చర్యలు చేపట్టాలని ,అనుమానిత లక్షణాలు స్పర్శ లేని మచ్చలు ,కాళ్ళు చేతులు తిమ్మర్లు,మొదలగు లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించాలని సూచించారు . అలాగే రియాక్షన్ వచ్చి నప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోనెలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు తద్వారా వ్యాధి వ్యాప్తి చెందకుండా మరియు అంగవైకల్యం రాకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కుష్టు వ్యాధి సోకిన వారికి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు,కుష్టు వ్యాధి సోకిన వ్యక్తి కి చికిత్స చేయడం ద్వారా వ్యాధి నయం అవుతుంది ఇది ఏ దశలో నైనా నయం అవుతుంది ప్రజలకు అవగాహన కల్పించాలి అని సూచించారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి

- : ఎల్.నినో నేపథ్యంలో పిఎండిఎస్ కింద పెలెటైజేషన్ తో పంటల సాగు చేసేలా చూడాలి

- : అత్యధిక ప్రాధాన్యతతో బీమా చేయించాలి

- : వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, జులై 27 :- ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), ఎల్.నినో, అగ్రికల్చర్, ఎన్ఆర్ఈజిఏ, రెవెన్యూ, రీసర్వే, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎపిడిలు, ఎపిఓలు, సంబంధిత శాఖల మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను గడువు తీరకముందే పరిష్కరించాలని, గడువు తీరినవి పెండింగ్ ఉంచడానికి వీలు లేదన్నారు. పరిష్కరించ గలిగిన గ్రీవెన్స్ ను పరిష్కరించాలని, పరిష్కరించలేనివి ఎందుకు చేయలేమో తెలపాలని, పెండింగ్ ఉంచడానికి మాత్రం వీలు లేదన్నారు. అర్జీలను సరిగా పరిష్కరించకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆత్మకూరు మండలంలో నిర్వహించే ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమంలో ప్రతి గురువారం నెల రోజులపాటు ఆర్డీవో పాల్గొనాలని, మండలంలో ఆరు నెలల పాటు వచ్చిన కేసులను మానిటర్ చేయాలని, ఇందుకు సంబంధించి మూడు వారాల్లో ఫీడ్బ్యాక్ ఇవ్వాలన్నారు. 100 శాతం ఈ ఆఫీస్ లోనే ఫైల్ లను పంపించాలని, ఫిజికల్ మోడ్లో పంపరాదన్నారు. వ్యవసాయానికి సంబంధించి ఎల్.నినో వల్ల పిఎండిఎస్ (గ్రీవ-వీశీఅంశీశీఅ ఇతీఎ వాశీఘఱఅస్త్ర) పద్ధతిలో విత్తనాలు వేయించేలా చూడాలని, ఇప్పుడు వర్షం వస్తే పీఎండీఎస్ ద్వారా పంటల సాగుకు అవకాశం ఉంటుందన్నారు. పిఎండిఎస్ పై ప్రతి హార్టికల్చర్ అధికారులకు అవగాహన కల్పించాలని, పిఎండిఎస్ కింద పెలెటైజేషన్ తో పంటల సాగులో పురోగతి చాలా తక్కువగా ఉందని, వంద శాతం పెలెటైజేషన్ జరిగేలా చూడాలని, దీనిపై అధికారులు దృష్టి పెట్టాలని, చీని, దానిమ్మ, తదితర పంటల సాగులో కూడా పెలెటైజేషన్ చేయాలన్నారు. ఈ ప్రక్రియలో వెనుకబడిన చివరి 10 మండలాల వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, దీనిపై వ్యవసాయ శాఖ జిల్లా అధికారి మానిటర్ చేయాలన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (గ్రవీఖీద్) మరియు పునర్వ్యవస్థీకృత వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (=ఔదీజ×ూ) కింద 1,34,985 హెక్టార్లకు సంబంధించి బీమా నమోదు చేపట్టడం జరగగా, వచ్చే నాలుగైదు రోజులు అత్యధిక ప్రాధాన్యతతో అన్ని పంటలకు బీమా చేయించాలని ఆదేశించారు. హార్టికల్చర్ రైతులతో అవగాహన కార్యక్రమంలో నిర్వహించి బీమా చేసుకునేలా చూడాలని, పూర్తిస్థాయిలో 100 శాతం బీమా లక్ష్యం చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మాజీ సైనికులకు సంబంధించి ఆగస్టు 15వ తేదీన పట్టాలు ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని, దీనిపై ఆర్డీవోలు ప్రత్యేక దృష్టి సారించాలని, ఇందుకు అవసరమైన భూమిని సిద్ధం చేయాలని, వచ్చే శనివారం దీనిపై ప్రత్యేక డ్రైవ్ పెట్టాలని ఆదేశించారు. ఎన్ఆర్ఈజిఎస్ కింద ఎల్.నినో ప్రభావంతో డిమాండ్ పెరిగే అవకాశాలు ఉన్నాయని, ప్రతి గ్రామ పంచాయతీలోనూ పనులు జరగాలన్నారు. జలధార కింద ప్రతి మండలానికి 100 పనులు లక్ష్యం పెట్టుకుని మంజూరులు తీసుకోవాలని, ప్రతి గ్రామపంచాయతీలోనూ ఎనిమిది పనులు ప్రతిపాదనలు పెట్టి మంజూరులు తీసుకోవాలని, సంబంధిత ఎంపీడీవోలు, ఏపీవోలు 15 రోజుల్లో పనులు గుర్తించి మంజూరులను తీసుకోవడం పూర్తి చేయాలని, ఏరియా అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలన్నారు. ఈ విషయమై ప్రతిరోజు సాయంత్రం సంబంధిత ఏపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ తీసుకోవాలని డ్వామా పీడిని ఆదేశించారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాలకు సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ లో వెనుకబడిన 10 మండలాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని, పెండింగ్ ఉన్న సిటిజన్ ఈకెవైసి పూర్తి చేయాలని ఆదేశించారు.- ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, పద్మావతి, డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ నాగరాజునాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్చంద్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, వయోజన విద్య ఉపసంచాలకులు వెంకటేశ్వర్లు, జిల్లా స్వర్ణ గ్రామ వార్డు కార్యాలయాల అధికారి నాసర రెడ్డి, ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# కణేకల్, ఎర్రగుంట గ్రామాలలో విస్తృతంగా »»Say No to Drugs” అవగాహన సదస్సు

- జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ IPS ఆదేశాలతో ఈగల్ టీమ్, కణేకల్ పోలీసుల ఆధ్వర్యంలో కార్యక్రమం

- మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలి: రాయదుర్గం రూరల్ సీఐ




అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, జులై 27 :

అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ×ూూ ఆదేశాల మేరకు కణేకల్ మండలంలోని కణేకల్ మరియు ఎర్రగుంట గ్రామాలలో ఈరోజు “ూఎ చీశ౯శీ ఇతీబస్త్రం” (మాదకద్రవ్యాలకు నో చెప్పండి) అనే కార్యక్రమంపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, కణేకల్ ఎస్ ఐ నాగమధు మరియు ప్రత్యేక ఈగల్ టీమ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాయదుర్గం రూరల్ సీఐ మాట్లాడుతూ, నేటి సమాజంలో మత్తు పదార్థాలు మరియు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను, దుష్పరిణామాలను విద్యార్థులకు, గ్రామ ప్రజలకు వివరించారు. గంజాయి, డ్రగ్స్ వంటి అలవాట్లు జీవితాలను, కుటుంబాలను ఏ విధంగా నాశనం చేస్తాయో స్పష్టం చేశారు.

ప్రధానాంశాలు:

యువత బాధ్యత: యువత మరియు విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కఠిన చర్యలు: గ్రామీణ ప్రాంతాల్లో ఎవరైనా మాదకద్రవ్యాల అమ్మకానికి లేదా వినియోగానికి పాల్పడితే చట్టపరంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సమాచారం ఇవ్వండి: మాదకద్రవ్యాల సరఫరా లేదా వినియోగం గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచుతామని తెలిపారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

అనంతపురం, కదిలించే వార్త, జులై 27 :
కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు తెలిపారు. ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సూపరిపాలనకు 2 ఏళ్లు -- నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పాల్గొన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, కూటమి పార్టీల నాయకులతో కలిసి పూల నాగరాజు పాల్గొన్నారు. నగరంలోని పాతూరు 8వ డివిజన్‌లో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమానికి ఎక్కడా రాజీ పడకుండా హామీ ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు.



సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రాన్ని తిరిగి ప్రగతి పథంలో నడిపిస్తున్నారని పూల నాగరాజు పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు విద్య, పరిశ్రమలు, ఐటీ రంగాల్లో మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించారని, రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ప్రధానమంత్రి



నరేంద్ర మోదీ, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలను ప్రతి ఇంటికి చేరవేసి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని పార్టీ శ్రేణులకు పూల నాగరాజు పిలుపునిచ్చారు.

## సంక్షేమ వసతి గృహాలకు ఖూని కంపెనీ సాయం

### - కలెక్టర్ చేతుల మీదుగా టీవీలు పంపిణీ










పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, జూలై 27:
సోమవారం రేవెన్యు భవన్ నందు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ స్కీమ్‌లో భాగంగా ఖూని ఆటోమోటివ్ ప్రైవేట్ లిమిటెడ్ (పెనుగొండ) సంస్థ జిల్లాలోని 25 కళాశాల వసతి గృహాలకు లైబ్రరీ ర్యాక్స్, 20 టీవీలను సమకూర్చింది.ఇందులో భాగంగా సోమవారం ఉదయం ధర్మవరం, పెనుగొండ డివిజన్లలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల పరిధిలోని 10 వసతి గృహాలకు 43 ఇంచుల స్మార్ట్ టీవీలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సంబంధిత అధికారులకు అందజేశారు. విద్యార్థుల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధికి సహాయం అందించిన ఖూని ఆటోమోటివ్ యాజమాన్యానికి ఈ సందర్భంగా కలెక్టర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమములో జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,బిసి సంక్షేమం అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి శ్రీకారం

### - కరపత్రాలను ప్రారంభించిన తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి. అష్మిత్ రెడ్డి




తాడిపత్రి, కదిలించే వార్త, జులై 27 :తాడిపత్రి నియోజకవర్గంలో "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే జె.సి. అష్మిత్ రెడ్డి పార్టీ నాయకులు,



కార్యకర్తలతో సమావేశం నిర్వహించి కార్యక్రమ నిర్వహణపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా "ఇంటింటికి తెలుగుదేశం" కరపత్రాలను అధికారికంగా ప్రారంభించి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజలకు అందించిన హామీలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు."ప్రతి ఇంటికి తెలుగుదేశం.ప్రతికుటుంబానికిఅభివృద్ధి ఫలాలు" తెలుగుదేశం పార్టీ విజయమే ప్రజల విజయం.

## రెండేళ్ల పాలనతో అభివృద్ధి పరుగులు.. ఇంటింటి కార్యక్రమంలో ప్రజలతో మమేకమైన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న







అనంతపురం, కదిలించే వార్త, జులై 27 : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న లి"ఇంటింటి కార్యక్రమం"లిలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనం కలిగిన పాలన అందిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలబెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.అలాగే విద్య, ఉపాధి, ఐటీ, పారిశ్రామిక రంగాల్లో మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న సంస్కరణలు యువతకు కొత్త అవకాశాలు కల్పిస్తున్నాయని, రాష్ట్ర భవిష్యత్తును బలోపేతం చేసే దిశగా ఆయన సమర్థవంతంగా పనిచేస్తున్నారని కొనియాడారు.దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధికి కొత్త దిశను చూపుతు న్నాయని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామీణాభివృద్ధి, పారదర్శక పరిపాలన కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు.కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కారణంగా ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మౌలిక వసతులు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా అమలవుతున్నాయని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ (PGRS) లో 112 ఫిర్యాదులు స్వీకరించిన అదనపు ఎస్పీలు

### - నిర్ణీత వ్యవధిలోగా సమస్యలు పరిష్కరించాలని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు



అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, జులై 27 :జిల్లా ప్రజల సమస్యలను చట్టపరిధిలో, అత్యంత వేగంగా పరిష్కరించి వారికి న్యాయం చేయడమే లక్ష్యంగా... జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ గారి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీలు ఎం.నాగభూషణం, ఎస్ మహబూబ్ బాషాలు సోమవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన 'పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్' (గ్రా+ఞా) కార్యక్రమంలో 112 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన ప్రతి అర్జీదారుడి సమస్యను ఓపికగా విన్నారు.

**సమస్యలు చట్టపరిధిలో పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు**

కేవలం అర్జీలు తీసుకోవడమే కాకుండా, సమస్య తీవ్రతను బట్టి అదనపు ఎస్పీలు తక్షణమే స్పందించారు. అక్కడికక్కడే ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడారు.



బాధితుల ఫిర్యాదులపై తక్షణమే చట్టప్రకారం విచారణ జరిపి, నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆయా స్టేషన్ల అధికారులను ఆదేశించారు.

**పోలీసుల బాధ్యతాయుతమైన పనితీరు :**

వచ్చిన ప్రతి పిటిషనర్‌కు న్యాయం జరిగేలా చూడటం పోలీసుల ప్రాథమిక బాధ్యత అని ఈ సందర్భంగా అదనపు ఎస్పీలు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయి అధికారులు మరింత జవాబుదారీతనంతో వ్యవహరించాలని, బాధితులను ఇబ్బందులకు గురిచేయకుండా నిర్ణీత సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. పోలీసుల స్పందన, బాధ్యతాయుతమైన తీరు పట్ల అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

**అర్జీదారులకు భోజన సదుపాయం :**

దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారుల సౌకర్యార్థం జిల్లా పోలీస్ శాఖ ఇస్కాన్ (×ాఖజూచీ) సంస్థ సహకారంతో భోజన వసతి కల్పించింది. పీజీఆర్ఎస్‌కు విచ్చేసిన బాధితులకు, వారి సహాయకులకు పోలీస్ అధికారులు భోజన సౌకర్యాన్ని పర్యవేక్షించారు.

# సీఎం చంద్రబాబు పాలనలో చేసిన అభివృద్ధి ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేస్తాం.

### - గత వైసిపి హయంలో రాష్ట్రంలో జరిగింది విధ్వంసమే
### - కూటమి ప్రభుత్వం లో జరిగింది వికాసం అని ప్రజలకు గర్వంగా చెబుతాం
### - ఈ రెండేళ్లలో జరిగిన అభివృద్దే మా కూటమి పాలనకు నిదర్శనం
### - కొత్తచెరువులో మండలం కేశాపురం పంచాయతీలో
### - ఇంటింటా టీడీపీ ప్రచారంలో పుట్టపర్తి నియోజవర్గ ఎంఎల్ఏ శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,కూటమి నేతలు
### - (పుట్టపర్తి నియోజవర్గం)

కొత్త చెరువు, కదిలించే వార్త, జులై 27 :
కూటమి ప్రభుత్వంలో ఈ రెండేళ్లలో జరిగిన సంక్షేమం , అభివృద్ధి పై ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేస్తామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండలం కేశాపురం పంచాయతీలో పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ఇంటింటా తెలుగుదేశం ప్రచార కార్యక్రమాన్ని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఇంటింటా ప్రచార కార్యక్రమానికి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ మహిళలు హారతులు పడుతూ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు .ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్లలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికీ వెళ్లి తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగింది విధ్వంసం అని కూటమి ప్రభుత్వంలో జరిగింది వికాసమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఈ రెండేళ్ల పాలనలో సంక్షేమం అభివృద్ధి కోసం రూ.2,202.07 కోట్ల అభివృద్ధి పనులు ప్రజలకు చేశామని ఎంతో గర్వంగా చెప్పుకుంటున్నామని తెలిపారు. అంతేకాకుండా ప్రధాని నరేంద్ర మోడీ సహాయ సహకారాలతో కేంద్ర ప్రభుత్వ పెద్దల సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేక కృషితో పుట్టపర్తిలో రూ.15,803 కోట్లతో సుమారు 650 ఎకరాల్లో యుద్ధ విమానాల తయారీ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని అమలుగూరు మండలంలో





దేశంలోని అతిపెద్ద రిలయన్స్ సంస్థ సహకారంతో సోలార్ ప్రాజెక్టు సుమారు 51,300 కోట్లతో ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇవే కాకుండా నియోజకవర్గంలోని 193 చెరువులతో పాటు మరో రెండు రిజర్వాయర్ల కు హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను దిగ్విజయంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధికి సాగునీరు త్రాగునీరుతో పాటు 30 వేల కోట్లతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు కూటమి ప్రభుత్వంతోనే ప్రజల సంక్షేమం భవిష్యత్తుకు భరోసా అని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడు సంకల్పం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.















Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710